SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 133 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 14 మార్చి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |




## ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు

గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు



## ఒమన్‌లో డ్రోన్ దాడి

### ఇద్దరు భారతీయుల మృతి

ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన డ్రోన్ దాడిలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మందికి గాయాలు కాగా.. వీరిలో 10 మంది భారతీయులేనని సమాచారం. ఐదుగురు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారని భారత విదేశాంగ వెల్లడించింది.

3

# మూసీ పునరుజ్జీవం మన బాధ్యత

## అభివృద్ధిని అడ్డుకోవద్దు.. సలహాలు ఇవ్వండి

ప్రతిపక్షాలకు రేవంత్ రెడ్డి సీఎం సూచన

గోదావరి జలాలతో మూసీకి కళ.. రూ. 75 కోట్లతో బాపూఘాట్ వద్ద గాంధీ విగ్రహం

ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. మేం తెచ్చే ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. బుల్‌డోజర్లతో కూల్చేస్తున్నారని అంటున్నారని చెప్పారు. అవి చదువుకున్నవాళ్లు మాట్లాడే మాటలా అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టును అడ్డుకునే వాళ్లు మూడు నెలలు అక్కడ నివసిస్తారా? అంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.



**హైదరాబాద్, మార్చి 13:** మూసీ ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వానికి రాజకీయ భేదాలు ఉండొచ్చు కానీ, అభివృద్ధి విషయంలో 'పొలిటికల్ పెరాలసిస్' లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకే ఈ

మిగతా 2 లో



2

## ఆర్టీసీలో సమ్మె సైరన్

నోటీస్ ఇచ్చిన జేఏసీ

## జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు



5

## చర్లపల్లికి మరో 'అమృత్ భారత్'

4



- అస్సాంలో ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించిన ప్రధాని మోదీ
- తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త

## ఇంధన, గ్యాస్ కొరతపై సర్కారు అలర్ట్

అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా చర్యలు

కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

**హైదరాబాద్, మార్చి 13:** శుక్రవారం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్యాస్ సరఫరా అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, మార్కెట్‌లో నెలకొన్న స్వల్ప కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్యాస్ ఉత్పత్తిని పెంచామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రభుత్వం

మిగతా 2 లో

## అమరావతిలో తొలి 'ఏఐ' క్యాంపస్

బిట్స్ పిలానీ కీలక నిర్ణయం

మంత్రి లోకేశ్‌తో బిట్స్ ప్రతినిధుల భేటీ



5



## ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

### గజ్వేల్ ఇఫ్తార్ విందులో హరీష్ రావు విమర్శలు

3

కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. గజ్వేల్ అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులు తిరిగి వెనక్కి తీసుకుంది. కొత్త నిధులు ఇవ్వాల్సింది పోయి, ఉన్న నిధులు లాక్కోవడం దారుణం.

## మరింత వేగవంతం

అమరావతి నిర్మాణ పనుల వేగంగా పూర్తికి అనుమతి

రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు

చిన్నతరహా పరిశ్రమల ద్వారా 17 వేల మందికి ఉపాధి

'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణకు హాస్టళ్ల ఏర్పాటు

ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు జలధార కార్యక్రమం

ఏపీ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు



**అమరావతి, మార్చి 13:** అమరావతిలో ప్రతిష్ఠాత్మకమైన సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రిక్రల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాజధానిలో తెలుగు సంస్కృతిని చాటిచెప్పేలా రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన

2

## భారతి బిల్డర్స్‌కు 4.74 కోట్ల భారీ జరిమానా

### తెలంగాణ రెరా కొరడా

ప్రీ-లాంచ్ పేరుతో అక్రమ వసూళ్లు..

ప్రాజెక్టు పూర్తి చేయడంలో విఫలం

కొనుగోలుదారులకు 60 రోజుల్లోగా వడ్డీతో సహా నగదు వాపసు చేయాలని ఆదేశం




02



# ఆర్టీసీలో సమ్మె సైరన్

**హైదరాబాద్, మార్చి 13:** తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులకు జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని జేఏసీ నేతలు తేల్చి చెప్పారు.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి.పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి.ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్‌వాసులకు మరో అర్బన్ పార్క్

## గుర్రంగూడ అటవీ భూములను రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తింపు

## ఉత్తర్వుల జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, మార్చి 13:** నగరవాసులకు ప్రభుత్వం ఓ తీపి కబురు అందించింది. నగర శివార్లలో మరో భారీ పచ్చని ప్రదేశం 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' రూపంలో అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి తెరదించుతూ, ఆమన్‌గల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ అటవీ భూములను 'రిజర్వ్ ఫారెస్ట్'గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నగర పర్యావరణానికి పెద్ద పీట వేయనుంది. సుమారు 424 ఎకరాల 31 గుంటల భారీ విస్తీర్ణంలో ఈ అటవీ భూభాగం విస్తరించి ఉంది. తెలంగాణ ఫారెస్ట్ చట్టం-1967లోని సెక్షన్ 15 ప్రకారం.. పర్యావరణ, అటవీ శాఖ ఈ హోదాను కల్పించింది. ఈ భూముల్లోని సాహెబ్‌నగర్ కలాన్ గ్రామానికి చెందిన 102 ఎకరాలపై సుదీర్ఘ కాలంగా కోర్టులో వివాదం నడిచింది. దీనిని 'సాహెబ్‌నగర్ కలాన్ కేసు'గా పిలుస్తారు. చివరకు సుప్రీంకోర్టు అటవీ శాఖ వాదనను సమర్థిస్తూ తీర్పు ఇవ్వడంతో ఆక్రమణదారుల నుంచి ఈ భూమికి విముక్తి లభించింది. నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న తరుణంలో? ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించే 'గ్రీన్ లంగ్ స్పేస్'గా దీనిని తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. పర్యాటకుల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ కుటుంబాలతో కలిసి వారాంతాల్లో సమయాన్ని గడిపేలా విశ్రాంతి ప్రదేశాలు, చిన్నారుల కోసం ప్లే ఏరియాలు రానున్నాయి. అడవుల ప్రాముఖ్యతను వివరించేలా నాలెడ్జ్ సెంటర్లను ఇక్కడ నిర్మించే అవకాశం ఉంది. రిజర్వ్ ఫారెస్ట్ హోదా రావడం వల్ల ఇక్కడ ఉన్న స్థానిక వృక్ష సంపద, జీవవైవిధ్యానికి చట్టపరమైన రక్షణ లభిస్తుంది. ఇకపై ఇక్కడ ఎలాంటి అనధికారిక నిర్మాణాలు లేదా ఆక్రమణలకు తావు ఉండదు. హైదరాబాద్ చుట్టుపక్కల ఇప్పటికే ఉన్న గజ్వేల్, శామీర్‌పేట వంటి అర్బన్ పార్కుల తరహాలోనే.. గుర్రంగూడ పార్క్ కూడా బిఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం, సాగర్ రోడ్ ప్రాంతాల వారికి ప్రధాన పర్యాటక కేంద్రంగా మారనుంది.

## అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు

# సిద్ధం చేయండి: సీఎస్

**హైదరాబాద్,మార్చి13 :** ఈనెల 16 వ తేదీ నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు. సెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవిన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు. బ్జడెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం తో ప్రారంభమవుతాయన్నారు. బ్జడెట్ సమావేశాల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నార ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటి ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

## మార్చి 16న నోటిఫికేషన్

## 18 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

**నిర్మల్,మార్చి13 :** తెలంగాణలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని బాసర, మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల షెడ్యూల్‌ను ఆర్జీయూకేటీ బాసర వీసీ గోవర్ధన్ శుక్రవారం విడుదల చేశారు. దీని ప్రకారం.. మార్చి 16న నోటిఫికేషన్, మార్చి 18 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగనుంది. అర్హులైన అభ్యర్థులు టీజీఆన్‌లైన్ సెంటర్లు/మీసేవ/యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రొవిజినల్ జాబితాను మే 30న ప్రకటించి తొలి విడత కౌన్సెలింగ్‌ను జూన్ 5న నిర్వహించనున్నట్లు వీసీ తెలిపారు. ఈ షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్, ప్రవేశాల కన్వీనర్ శీలం శేఖర్, కో-కన్వీనర్ బండి హరికృష్ణ, అసోసియేట్ డీన్‌లు డా.మహేష్, డా. విఠల్, డా.దేవరాజ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మూసీ పునరుజ్జీవం మనందరి బాధ్యత

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టామని స్పష్టం చేశారు. ప్రపంచంలోని సింగపూర్, లండన్, సియోల్ వంటి నగరాలను అధ్యయనం చేసిన తర్వాతే ఈ ప్రణాళిక రూపొందించామని సీఎం వివరించారు. "నిజాం రాజులు వందేళ్ల క్రితం అందించిన జలాశయాలు నేటికీ మన దాహార్తిని తీరుస్తున్నాయి. అదే స్ఫూర్తితో భవిష్యత్ తరాల కోసం మూసీని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనపై ఉంది" అని పేర్కొన్నారు. మూసీని వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బీజేపీ నేతలు అడ్డుపడటం మానేసి, ప్రాజెక్టును మరింత మెరుగ్గా ఎలా చేయాలో సలహాలు ఇవ్వాలని కోరారు. ఆ సలహాలను స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేవలం రంగారెడ్డి జిల్లా ప్రయోజనాలే కాకుండా, కలుషిత నీటితో ఇబ్బంది పడుతున్న నల్గొండ జిల్లా రైతాంగం గురించి కూడా ఆలోచించాలని సీఎం కోరారు. గోదావరి జలాల్లో 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు ప్రారంభించామని, తద్వారా మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బాపూఘాట్ వద్ద రెండు నదుల సంగమ ప్రాంతాన్ని కన్యాకుమారి తరహాలో తీర్చిదిద్దుతామని, అక్కడ రూ. 75 కోట్లతో బాపూ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బుల్‌డోజర్ల ప్రస్తావన తెస్తూ ప్రతిపక్షాలు పేదలను భయపెట్టడం మానుకోవాలని, అభివృద్ధి ఎవరికీ



వ్యతిరేకం కాదని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# ఇంధన, గ్యాస్ కొరతపై ప్రభుత్వం అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సివిల్ సప్లై కమిషనర్, పోలీస్ అధికారులు మరియు ఇతర ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, వైద్య అధికారులు మరియు కంపెనీ ప్రతినిధులతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో సరఫరాను పర్యవేక్షిస్తాయని మంత్రి వివరించారు. హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో ప్రత్యేకంగా 'కమాండ్ కంట్రోల్ రూమ్'ను ఏర్పాటు చేసి, సరఫరాలో తలెత్తే అంతరాయాలను నివారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హోటళ్లు, రెస్టారెంట్ల యజమానుల విజ్ఞప్తి మేరకు తమను



కూడా అత్యవసర సేవల కింద గుర్తించాలన్న విన్నపాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో ఇంధన, గ్యాస్ కొరత లేకుండా చూసే పూర్తి బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

# మావోయిస్ట్ అగ్రనేత సంస్మరణ సభ

## హాజరైన 230 మందికి ఎన్ఐఎ నోటీసులు

**కరీంనగర్, మార్చి 13:** ఇటీవల మావోయిస్టు అగ్రనేత రామచంద్రారెడ్డి (వికల్ప్) అంత్యక్రియలు, సంస్మరణ సభకు హాజరైన మాజీ మావోయిస్టులపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దృష్టి సారించింది. ఈ క్రమంలో సుమారు 230 మందికి నోటీసులు జారీ చేయడం ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పెద్ద చర్చకు దారితీసింది. గతేడాది అక్టోబరు 18 న హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో మావోయిస్టు అగ్రనేతలు రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డిల జ్ఞాపకార్థం 'నారాయణపూర్ అమరుల సంస్మరణ సభ' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మాజీ మావోయిస్టులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. సభలో పాల్గొన్న వారిపై ఎన్ఐఎ ఆకస్మికంగా నోటీసులు జారీ చేసింది. ఈ సభలో పాల్గొన్న కొందరు నాయకులు ప్రభుత్వ వ్యతిరేక, వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా గాదె ఇన్నయ్యలాంటి వారిపై ఇప్పటికే దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. నిషేధిత సంస్థలతో సంబంధాలు లేదా ఆ సంస్థల భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారా అనే కోణంలో లోతైన విచారణ చేపట్టడానికి ఈ నోటీసులు ఇచ్చారు. జస్టిస్ చంద్రకుమార్, సోనీ సోరి, పినాకపాణి వంటి ప్రముఖులు ఈ సభలో పాల్గొనడం కూడా దర్యాప్తు సంస్థల దృష్టిని ఆకర్షించింది. నోటీసులు అందుకున్నవారిలో మెజారిటీ వ్యక్తులు హుజూరాబాద్, సైదాపూర్, భీమదేవరపల్లి, ముల్కనూరు, కమలాపూర్, ధర్మసాగర్, పరకాల, టేకుమట్ల, వేలేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. దశాబ్దాల క్రితమే జనజీవన స్రవంతిలో కలిసిపోయిన తమకు, ఇప్పుడు పాత సంబంధాల పేరుతో నోటీసులు రావడంపై మాజీ మావోయిస్టులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన




వ్యక్తం చేస్తున్నారు.

# దేశంలో గ్యాస్ కొరత లేదు

## ప్యానిక్ బుకింగ్స్ అవసరం లేదు.. కేంద్రప్రభుత్వం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, మార్చి 13:** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎల్పీజీ కొరత ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఎలాంటి భయాందోళనలు వద్దని, 'ప్యానిక్ బుకింగ్' అవసరం లేదని తెలిపింది. సంక్షోభం లేదని వివరించింది. గృహావసరాల కోసం ఎలాంటి అంతరాయం లేకుండా పైపుల ద్వారా సహజ వాయివు , కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాకు భరోసా ఇచ్చింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రులు, హాస్టల్స్‌కు ఎల్పీజీ సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. మార్చి 2026తో పోల్చుకుంటే దేశంలో ఎల్పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, అదనంగా రాష్ట్రాలకు



48,000 కిలోలీటర్ల (సుమారు 48 మిలియన్ లీటర్లు) కిరోసిన్ పంపిణీ చేశామని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లకు బొగ్గు సరఫరా చేయాలని కోల్ ఇండియాను ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మధ్యప్రాచ్యంలో యుద్ధానికి ముందు యావరేజ్‌గా 55.7 లక్షల బుకింగ్‌లు ఉంటే మార్చి 12 నాటికి అది 75.7 లక్షలకు పెరిగిందని, భయాల కారణంగానే బుకింగ్‌లు అనూహ్యంగా పెరిగాయని సుజాతా శర్మ తెలిపారు. ఎల్పీజీపై ఒత్తిడి తగ్గేందుకు పీఎన్‌జీ కనెక్షన్లకు మళ్లాలని ప్రజలను కోరారు. క్రూడాయిల్‌కు సంబంధించి 258 మిలియన్ మెట్రిక్ టన్నుల రిఫైనింగ్ కెపాసిటీ మనకు ఉందని, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని కలిగి ఉన్నామని వివరించారు. ప్రధానమైన అర్బన్ సిటీలు, కేంద్రాల్లో కమర్షియల్ వినియోగదారుల ఆందోళన, సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కమర్షియల్ వినియోగదారులు స్థానిక సీజీడీ (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్) నెట్‌వర్క్ ప్రొవైడర్‌ను కానీ, సంబంధిత డీలర్‌ను కానీ సంప్రదించి పీఎన్‌జీ కనెక్షన్ పొందవచ్చని సూచించారు. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, బంక్‌లు ఖాళీ అయినట్టు 25,000 డిస్ట్రిబ్యూటర్లలో ఏ ఒక్కరి నుంచీ తమకు సమాచారం లేదని సుజాతా శర్మ తెలిపారు. వదంతులను విశ్వసించవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భారీ జీఎస్టీ కుంభకోణం బట్టబయలు

## రూ.84.15 కోట్ల మోసం

**హైదరాబాద్,మార్చి13:** తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ భారీ జీఎస్టీ కుంభకోణాన్ని బయట పెట్టింది. సుమారు రూ.84.15 కోట్ల విలువైన ఐటీసీ మోసం జరిగినట్లు గుర్తించింది. ప్రధాన నిందితుడు, ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ప్రొప్రైటర్ సందీప్‌ను అధికారులు అరెస్టు చేశారు. నిందితుడు నకిలీ ఇన్వాయిస్‌ల ద్వారా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్లు గుర్తించారు. సందీప్‌కు సంబంధమున్న ఇతర సంస్థల్లోనూ అక్రమాలు జరిగినట్లు తేలింది. ఈక్రమంలో వాటి రిజిస్ట్రేషన్లను అధికారులు రద్దు చేశారు. సందీప్‌ను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.




# భారతి బిల్డర్స్‌కు 4.74 కోట్ల భారీ జరిమానా

## తెలంగాణ రెరా కొరడా

## ప్రీ-లాంచ్ పేరుతో అక్రమ వసూళ్లు..

## ప్రాజెక్టు పూర్తి చేయడంలో విఫలం

## కొనుగోలుదారులకు 60 రోజుల్లోగా వడ్డీతో సహా నగదు వాపసు చేయాలని ఆదేశం

**హైదరాబాద్, మార్చి 13:** నిబంధనలకు విరుద్ధంగా 'ప్రీ-లాంచ్' స్కీమ్‌ల పేరుతో కొనుగోలుదారుల నుండి నిధులు వసూలు చేసి, నిర్మాణ పనులు చేపట్టని భారతి బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (T-RERA) భారీ జరిమానా విధించింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలోని 'భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్' ప్రాజెక్టుకు సంబంధించి మొత్తం రూ. 4,74,17,729 కోట్ల జరిమానా విధిస్తూ అథారిటీ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విధించిన జరిమానాకు అదనంగా తాజా ఉల్లంఘనల కింద ఈ మొత్తాన్ని నిర్ణయించింది. 2021లో ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు, రెరా రిజిస్ట్రేషన్ లేకుండానే 24 నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేస్తామంటూ బిల్డర్ కొనుగోలుదారుల నుండి నిధులు సేకరించారు. అయితే, ప్రాజెక్టులో ఎటువంటి పురోగతి లేకపోవడంతో బాధితులు రెరాను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన అథారిటీ, భారతి బిల్డర్స్‌ను లిలి'డిఫాల్టర్ ప్రమోటర్'లిలిగా ప్రకటించింది. బాధితులు చెల్లించిన పూర్తి మొత్తాన్ని వడ్డీతో కలిపి 60 రోజుల్లోగా వాపసు చేయాలని స్పష్టం చేసింది. ఈ బాధ్యతను భారతి బిల్డర్స్ మరియు భాగస్వామ్య సంస్థలు ఉమ్మడిగా భరించాలని తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా రెరా అథారిటీ రియల్ ఎస్టేట్ కొనుగోలుదారులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టుల్లో 'ప్రీ-లాంచ్' ఆఫర్లలో పెట్టుబడులు పెట్టడం చట్టరీత్యా నిషిద్ధమని పేర్కొంది. ఇటువంటి స్కీమ్‌ల వల్ల కొనుగోలుదారులు ఎస్క్రో ఖాతా భద్రతను, ప్లానింగ్ అథారిటీ వద్ద ఉండే మార్టిగేజ్ రక్షణలను కోల్పోతారని హెచ్చరించింది. ఏదైనా ప్రాజెక్టులో ఫ్లాట్ లేదా ప్లాట్ కొనే ముందు అధికారిక పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ వివరాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని అథారిటీ సూచించింది.





# ఏపీ మాజీ డీజీపీ దొర మృతి

**అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి**

**వివిధ హోదాల్లో పోలీస్ శాఖలో కీలక పదవుల నిర్వహణ**


**హైదరాబాద్,మార్చి13:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్. జె. దొర మరణించారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్నారు. అనంతరం ఇంటికి తిరిగి వెళ్లారు. ఇంట్లో బాత్‌రూమ్‌లో ఆయన పడిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ని నిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలుస్తోంది. 1965 ఐపీఎస్ బ్యాచ్ అధికారి హెచ్.జె.దొర.1996 నుంచి 2002 వరకు ఉమ్మడి ఏపీ డీజీపీగా దొర విధులు నిర్వహించారు. ఈ సమయంలో ఉమ్మడి ఏపీలో నక్సలైట్లను అణిచి వేయడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే సీఐఎస్ఎఫ్ డీజీగా, విజిలెన్స్ కమిషనర్‌గా సైతం దొర పని చేశారు. 943లో శ్రీకాకుళంలో హెచ్.జె.దొర జన్మించారు. తన సుదీర్ఘ జీవితకాలంలో దాదాపు 40 ఏళ్ల పాటు పోలీస్ విభాగంలో వివిధ హోదాల్లో ఆయన సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మొదట అడిషనల్ డీజీపీగా అనంతరం డీజీపీగా దొర బాధ్యతలు చేపట్టారు. 2002లో డిప్యూటేషన్‌పై దేశ రాజధాని న్యూఢిల్లీలో సీఐఎస్ఎఫ్ డీజీగా పని చేశారు. పోలీసు శాఖతోపాటు క్రీడారంగంలోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఇండియన్ ఒలంపిక్స్, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. 1993లో పీపుల్స్ వార్ గ్రూపు లక్ష్యంగా చేసుకున్న 40 మంది పోలీసు అధికారుల జాబితాలో హెచ్.జె.దొర పేరు కూడా ఉంది. రాష్ట్రపతి చేతుల మీదుగా ఆయన పోలీస్ మెడల్ అందుకున్నారు.

## సిఎంలు, ప్రముఖుల సంతాపం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీసుశాఖకు బ్రాండ్ క్రియేట్ చేయడంలో హెచ్‌జే దొర కీలక పాత్ర పోషించారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. నక్సల్స్ సమస్య పరిష్కరించడంలో సమర్ధంగా వ్యవహించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా, డీజీపీగా హెచ్‌జే దొర సేవలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖలో పలు సంస్కరణలు తీసుకురావడంలో, పోలీసు శాఖను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. దొర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సీఎం రేవంత్ తెలియజేశారు. హెచ్.జె.దొర మృతి పట్ల వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్, పోలీస్ సంక్షేమ సంఘం సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# ఒమన్‌లో డ్రోన్ దాడి

**ఇద్దరు భారతీయులు మృతి**




**న్యూఢిల్లీ, మార్చి 13 :** ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన డ్రోన్ దాడిలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మందికి గాయాలు కాగా.. వీరిలో 10 మంది భారతీయులేనని సమాచారం. ఐదుగురు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారని భారత విదేశాంగ వెల్లడించింది. వీరిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని పేర్కొంది. మిగతా బాధితులు డిశ్చార్జి అయినట్లు తెలిపింది. సంబంధిత కంపెనీతోపాటు స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని, వారికి అవసరమైన సాయం అందిస్తున్నామని తెలిపింది. యుద్ధం మొదలైన తర్వాత పశ్చిమాసియా నుంచి 1.50లక్షల మంది స్వదేశానికి వచ్చినట్లు భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి (గల్ఫ్ విభాగం) అసీం మహాజన్ వెల్లడించారు. డ్రోన్ దాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ఆయన తెలపలేదు. ఒమన్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. సోహార్‌లో రెండు డ్రోన్ దాడులు జరిగాయి. ఇందులో ఒకటి అల్ అవీ ఇండస్ట్రియల్ జోన్‌ను తాకింది. ఇక్కడ పనిచేసే ప్రవాసుల్లో ఇద్దరు మృతిచెందినట్లు పేర్కొంది. తాజా ఘటనతో పశ్చిమాసియా ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల సంఖ్య ఐదుకి చేరినట్లయ్యింది. అయితే, ఒమన్‌లో మాత్రం ఇదే తొలిసారి. అంతకుముందు మర్చంట్ నౌకల్లో జరిగిన దాడుల్లో ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**హైదరాబాద్,మార్చి13:** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గుముఖం పట్టాయి. గురువారంతో పోలిస్తే నేశుక్రవారం నాటి మార్కెట్లలో గోల్డ్, సిల్వర్ రేట్లు ఇంకాస్త దిగొచ్చాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో బంగారం, వెండి రేట్లను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధరపై రూ.980 పతనమై రూ.1,61,240కు చేరగా.. 22 క్యారెట్ల 10 గ్రాములపై రూ.900 తగ్గి రూ.1,47,800 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. క్రితం రోజుతో పోలిస్తే కిలో వెండిపై రూ.100 తగ్గింది. ప్రస్తుతం మార్కెట్లో కిలో వెండి ధర రూ.2,79,900గా ఉంది. అయితే.. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమే ధరల తగ్గుదలకు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

## జేఈఈ దరఖాస్తుదారులకు ఛాన్స్

**హైదరాబాద్,మార్చి13 :** జేఈఈ మెయిన్ సెషన్-2 పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలనే వారికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుభవార్త చెప్పింది. దరఖాస్తు చేసుకొనేందుకు మరో చాన్స్ ఇచ్చినట్టు పేర్కొన్నది. విద్యార్థుల నుంచి పెద్దఎత్తున వినతులు వచ్చిన నేపథ్యంలో రిజిస్ట్రేషన్ విండోను అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించింది. గురువారం నుంచి శుక్రవారం రాత్రి 9 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఇప్పటికే సమర్పించిన దరఖాస్తుల్లో మార్పు చేసుకొనే అవకాశం లేదని స్పష్టం చేసింది. జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి 9 వరకు జరుగనున్నాయి.

# మూసీ శుద్ధికి అభ్యంతరం లేదు..

- ఇళ్ల కూల్చివేతనే మా అభ్యంతరం!
- నిరుపేదలను నిరాశ్రయులను చేస్తే సహించం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు
- దేశంలో ఇంధన కొరత లేదు.. ప్రజలను భయపెట్టొద్దని కాంగ్రెస్‌కు హితవు



**హైదరాబాద్, మార్చి 13:** మూసీ నది పునరుజ్జీవనాన్ని బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని, అయితే అభివృద్ధి పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నేతలు బీజేపీపై చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. మూసీ నది స్వచ్ఛంగా ఉండాలని, ఆ నీరు రైతులకు సాగు కోసం ఉపయోగపడాలని తాము కూడా కోరుకుంటున్నామని, కానీ 'గాంధీ సరోవర్' పేరుతో నివాసాలను ధ్వంసం చేయడం అంగీకారయోగ్యం కాదని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించుకున్న ఇళ్లను కూల్చకుండానే ప్రాజెక్టును రీ-అలైన్ చేసుకోవచ్చని రాంచందర్ రావు సూచించారు. గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్‌ను ఉదాహరణగా చూపే వారు.. అక్కడ నరేంద్ర మోదీ ప్రభుత్వం ముందుగా పేదలకు పునరావాసం కల్పించి, ప్రత్యామ్నాయ ఇళ్లు ఇచ్చిన తర్వాతే పనులు చేపట్టారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఏ ఒక్క ఇల్లు దెబ్బతినకుండా ఆకాశాన్ని తాకేలా గాంధీ విగ్రహాన్ని నిర్మించుకున్నా తమకు అభ్యంతరం లేదని, కానీ పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

**ఇంధన భద్రతపై అపోహలు వద్దు**

అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశంలో గ్యాస్, పెట్రోల్ కొరత ఏర్పడుతుందంటూ కాంగ్రెస్ నేతలు ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం బాధ్యతారాహిత్యమని రాంచందర్ రావు మండిపడ్డారు. ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ ఇప్పటికే దౌత్యపరమైన చర్యలు చేపట్టి హర్మూజ్ జలసంధి ద్వారా చమురు నౌకలు క్షేమంగా వచ్చేలా చేశారని గుర్తుచేశారు. దేశానికి అవసరమైన ముడి చమురు సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని, స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చేమో కానీ కొరత మాత్రం ఉండదని స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు ప్రజల్లో ధైర్యం నింపాలే తప్ప, అవాస్తవాలతో ఆందోళనకు గురిచేయడం సరికాదని హితవు పలికారు.

# ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

**గజ్వేల్ ఇఫ్తార్ విందులో హరీష్ రావు విమర్శలు**



**గజ్వేల్,మార్చి13 :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మదీనా మసీదులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ముస్లిం సోదరులకు రంజాన్ అత్యంత ప్రాముఖ్యమైన మాసం. ఆకలితో అలమటించే పేదవారి కడుపు బాధ ఎలా ఉంటుందో ఈ ఉపవాస దీక్షల ద్వారా ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని' అన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై స్పందిస్తూ.. 'గల్ఫ్ దేశాలలో యుద్ధ వాతావరణం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక భారం విపరీతంగా పెరిగిపోతోంది. దీని వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. భవిష్యత్ లో పెట్రోల్ ధరలు పెరగడమే కాకుండా, గ్యాస్ సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉంది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. గజ్వేల్ అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులు తిరిగి వెనక్కి తీసుకుంది. కొత్త నిధులు ఇవ్వాల్సింది పోయి, ఉన్న నిధులు లాక్కోవడం దారుణం. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ముస్లిం సోదరుల సంక్షేమం కోసం కట్టుబడ ఉంటామని' అన్నారు.

# ఆవిష్కరణలు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

- మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,మార్చి13 :** ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రి÷-జడెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళుతుందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

# నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**టూరిస్ట్ బోల్తాపడి నలుగురు ప్రయాణికుల మృతి**

**క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు**

**సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు**

**నిజామాబాద్, మార్చి 13:** నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందల్వాయి మండలంలోని గన్నారం శివారులో ఉన్న బ్రహ్మంగారి ఆలయం సమీపంలో 44వ జాతీయ రహదారిపై టూరిస్ట్ బస్సు అర్ధరాత్రి 2 గంటల సమయంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా.. పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టూరిస్ట్ బస్సు వేగంగా ప్రయాణిస్తుండగా.. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం తో బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదం గన్నారం గ్రామ శివారులోని బ్రహ్మంగారి ఆలయం దగ్గర చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ బస్సు హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు గాయపడిన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. బస్సు బోల్తా పడిన సమయంలో తీవ్ర గాయాల కారణంగా వారు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడగా వారిని స్థానికుల సహాయంతో సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఇతర పెద్ద ఆస్పత్రులకు తరలించినట్లు సమాచారం. వైద్యులు గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు రెస్క్యూ బృందాలు శ్రమించాయి. ఈ ఘటనతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ జాం అయింది. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ నిర్లక్ష్యం, ఇతర సాంకేతిక కారణాల వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.





## సంపాదకీయం

# అపరిపక్వ విపక్షనేత రాహుల్ గాంధీ!

భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళ్లు వేయడం, బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదేమీ మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదిగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలిగాం. పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్నపిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాడేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్ధిగా ఉన్నారో తెలియడానికి. బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందేమీ లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హార్మూజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్ధిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడుతున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు. ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్ధవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగు తాయన్నారు. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హర్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి. ఇది ఓ రకంగా మనం అనుసరిస్తున్న విదేశాంగ విధాన విజయానికి సూచిక.

# ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

- అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు
- గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

**న్యూఢిల్లీ, మార్చి 13:** అమెరికా, ఇజ్రాయిల్ కలిసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి. ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్... ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో ప్రతీకారేచ్ఛను పెంచుతుంది. దేశాన్ని బలహీనపరచే బదులు ప్రభుత్వానికి ప్రజల



మద్దతును మరింత విస్తృతం చేస్తుంది. సైనిక దాడుల్లో సాధారణ పౌరులు మరణించడం ద్వారా అమెరికా తలనొప్పులు తెచ్చుకుంది. పలుప్రాంతాల్లో ప్రజాగ్రహాన్ని పెంచుతోంది. బాధితుల వివరాలు సామాజిక మాధ్యమాల్లో, పత్రికలూ టీవీ ఛానళ్లలో వేగంగా ప్రసారమవుతూ అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్నీ, దౌత్య సంబంధాలనూ ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు, తనపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడికి సహకరించిన ఇతర గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, బహ్రెయిన్, కువైట్ తదితరాలపైనా... ముఖ్యంగా అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఇరాన్ నేరుగా అమెరికా భూభాగంపై దాడి చేయలేక పోవచ్చు కానీ, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక వసతులను కకావికలం చేయగలదు.

అందుకనే గల్ఫ్ దేశాలు ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలా జరుగుతందని అమెరికా ఊహించకపోవడం కూడా యుద్ధ వైఫల్యంగానే భావించాలి. ఓ రకంగా ఇరాన్ తెలివిగా అమెరికాను దెబ్బతీస్తోంది. అనేక గల్ఫ్ దేశాలు తమ విధానాలకు అనుగుణంగా అగ్రరాజ్య స్థావరాలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ స్థావరాలు పశ్చిమాసియా అంతటా నిఘా కార్యకలాపాలు, నౌకాదళ మోహరింపులు, యుద్ధ విమానాల ప్రయాణాలకు వీలుకల్పిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధంలో ఈ స్థావరాలపై ఇరాన్ గురిపెట్టడం ద్వారా అమెరికాను దెబ్బ కొట్టడంలో కృతకృత్యమయ్యిందనే చెప్పాలి. అందుకే ఇరాన్‌పై దాడి ద్వారా అమెరికా సాధించింది సున్నాయే కాక, ఈ యుద్ధంలో విజేత ఇరాన్ అనే చెప్పాలి. ఈ క్రమంలో తటస్థంగా ఉండాలని భావించిన దేశాలు కూడా ఇప్పుడు యుద్ధంలో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంధన సరఫరా గొలుసులకు కేంద్రమైన పశ్చిమాసియా మొదటి నుంచీ అగ్రరాజ్యాల పోటీకి వేదికగా ఉంది. రష్యా, చైనాలకు ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అవి నేరుగా జోక్యం చేసుకోకున్నా- దౌత్య, ఆర్థిక మద్దతుతో ప్రభావితం చేస్తున్నాయి. హర్మూజ్ జలసంధి ఇరాన్ అదుపులో ఉండటం ఆ దేశానికి వ్యూహాత్మక బలంగా చూడాలి. అదే తమ ట్రంప్ కార్డు అని ఇరాన్ నూతన అధినేత కూడా వ్యాఖ్యానించారు. ఇకపోతే గల్ఫ్ పరిణామాలు భారతదేశంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్నాయి. ఇండియా ముడి చమురు కోసం పశ్చిమాసియాపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అంతరాయం కలగడంతో అది భారతదేశ ఇంధన భద్రతను, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. అయితే ఇవన్నీ ఇప్పట్లో కలొఇక్కి వస్తాయని అనుకోవడానికి లేదు. ప్రత్యమ్నాయాలు చూసుకోవాల్సిందే.

# టెహ్రాన్‌లో భారీ పేలుడు



**టెహ్రాన్:** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు సంభవించింది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా టెహ్రాన్ స్క్వేర్‌లో ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. ఇరాన్‌లోని మరో నగరం ఖజ్విన్‌లోనూ భారీ పేలుడు సంభవించింది. ఈ దాడులు ఎవరు చేశారనే విషయం తెలియరాలేదు. అయితే, ఖజ్విన్, టెహ్రాన్‌లో పేలుళ్లు జరుపుతామని ఇజ్రాయెల్ ముందే హెచ్చరించింది. మరోవైపు.. దాడులు జరుగుతున్నప్పటికీ వేలాది మంది పౌరులు టెహ్రాన్ వీధుల్లోకి వచ్చి ఇజ్రాయెల్, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండటం గమనార్హం.

## ఇరాన్‌కు ట్రంప్ మరో వార్నింగ్

### ఏం జరుగుతుందో చూడండి: ట్రంప్

ఇరాన్‌కు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. మతి చెడిన నేతలకు ఇవాళ ఏం జరుగుతుందో మీరే చూస్తారన్నారు. "ఇరాన్ నౌకాదళం ఇప్పటికే కనుమరుగయ్యింది. వైమానిక దళం కూడా ఇక ఉండదు. క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. వారి నాయకులు తుడిచిపెట్టుకు పోయారు. 47 ఏళ్లుగా అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నా" అని సోషల్ మీడియాలో ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఇరాన్ త్వరలో లొంగిపోనుందని ఇటీవల జరిగిన జీ7 నేతల వర్చువల్ సమావేశంలో ట్రంప్ పేర్కొన్నట్లు యాక్సియోస్ వార్తా సంస్థ కథనం వెల్లడించింది.

### నలుగురు అమెరికా సైనికులు మృతి..

ఇక, అమెరికాకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఇరాక్‌లో కుప్పకూలిన ఘటనలో నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా మిలటరీ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది ఉండగా.. అందులో నలుగురు చనిపోయినట్లు పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని, ఘటనకు దారితీసిన పరిస్థితులపైనా దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది.

# చర్లపల్లికి మరో 'అమృత్ భారత్'

- అస్సాంలో ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించిన ప్రధాని మోదీ
- తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త



**అస్సాం:** తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు, ముఖ్యంగా హైదరాబాద్ వాసులకు దక్షిణ మధ్య రైల్వే ఒక తీపి కబురు అందించింది. అస్సాం రాజధాని గౌహతి సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కామాఖ్య నుంచి హైదరాబాద్‌లోని చర్లపల్లి టెర్మినల్ వరకు సరికొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలో ఈ రైలును ప్రారంభించారు. సికింద్రాబాద్, నాంపల్లి స్టేషన్లపై ఒత్తిడి తగ్గించేందుకు అభివృద్ధి చేసిన చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్‌కు ఈ రైలు రావడం విశేషం. వందే భారత్ రైళ్ల తరహాలోనే అత్యాధునిక సాంకేతికతతో.. తక్కువ ఖర్చుతో సామాన్యుల కోసం రూపొందించిన రైలే ఈ 'అమృత్ భారత్'. ఈ రైలుకు రెండు వైపులా ఇంజన్లు ఉంటాయి. దీనివల్ల వేగం పుంజుకోవడం సులభం అవుతుంది.. ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది. ఇందులో కేవలం స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు మాత్రమే ఉంటాయి. తక్కువ ధరలో సుదూర ప్రయాణం చేసే వారికి ఇది వరం అని చెప్పవచ్చు. సెన్సార్ వాటర్ ట్యాప్స్, మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, మెరుగైన సీటింగ్, వెలుతురు వంటి ఆధునిక వసతులు ఇందులో ఉన్నాయి.

-- తెలుగు రాష్ట్రాల్లో స్టాపింగ్ పాయింట్లు ఇవే..

ఈ రైలు అస్సాం నుంచి బయలుదేరి పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ సాగుతుంది. మన రాష్ట్రాల్లో ప్రధానంగా శ్రీకాకుళం రోడ్, విజయనగరం జంక్షన్, పెందుర్తి, దువ్వాడ, సామర్లకోట జంక్షన్, రాజమహేంద్రవరం, తణుకు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, గుంటూరు రైల్వే స్టేషన్లలో ఆగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ రైల్వే స్టేషన్ ఆగుతుంది. ఆ తర్వాత అక్కడ నుంచి చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుతుంది.

## నెలసరి సెలవులు తప్పనిసరి చేస్తే
# మహిళా ఉపాధికి విఘాతం

- నిబంధనలు విధిస్తే ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి యజమానులు వెనుకాడుతారు
- పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- ప్రభుత్వాలే నిర్ణయించాలని సూచన



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా మహిళా ఉద్యోగులకు, విద్యార్థినులకు నెలసరి సెలవులు (మెన్‌స్ట్రువల్ లీవ్) కల్పించేలా రాష్ట్రాలను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇటువంటి సెలవులను చట్టం ద్వారా తప్పనిసరి చేస్తే, అది మహిళల ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. నిబంధనలను కఠినతరం చేస్తే మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి యాజమాన్యాలు విముఖత చూపే అవకాశం ఉందని, ఇది వారి వృత్తిపరమైన ఎదుగుదలకు ఆటంకంగా మారుతుందని ధర్మాసనం పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారిస్తూ.. ఈ అంశంలో ఉన్న సామాజిక, ఆర్థిక కోణాలను ప్రస్తావించింది. సెలవులు ఇవ్వడం వల్ల మహిళా ఉద్యోగులకు ప్రోత్సాహం లభిస్తుందన్న వాదన ఉన్నప్పటికీ, దానిని యజమానులపై బలవంతంగా రుద్దితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీస్తుందని సీజేఐ వ్యాఖ్యానించారు. "చట్టం ద్వారా సెలవులను అనివార్యం చేస్తే, ప్రైవేట్ సంస్థలు మాత్రమే కాదు, ప్రభుత్వ రంగంలో కూడా మహిళలను తీసుకోవడానికి వెనుకాడుతారు. యాజమాన్యాల మనస్తత్వాన్ని మనం అర్థం చేసుకోవాలి" అని కోర్టు స్పష్టం చేసింది. నెలసరిని ఒక ప్రతికూల అంశంగా లేదా బలహీనతగా చిత్రీకరిస్తే అది మహిళలను ఆత్మన్యూనతకు గురిచేసే ప్రమాదం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. కేరళ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే విద్యార్థినులకు కొంత మినహాయింపులు ఇస్తున్నారని, కొన్ని ప్రైవేట్ కంపెనీలు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటిస్తున్నాయని కోర్టు గుర్తుచేసింది. అయితే, దేశవ్యాప్త విధానంపై కోర్టు ఆదేశాలు ఇవ్వడం కంటే, ప్రభుత్వం అన్ని వర్గాల (స్టేక్‌హోల్డర్ల) తో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవడమే సరైనదని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది.



# ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం

**ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ చేత ప్రమాణం**

**ఏపీ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి కానున్న జస్టిస్ లీసా గిల్**

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టులోని మొదటి కోర్టు హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ లీసా గిల్, ఇటీవలే బదిలీపై ఏపీ హైకోర్టుకు వచ్చారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రిల్ నెలలో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ఆ తర్వాత ఏపీ హైకోర్టుకు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ బాధ్యతలు చేపట్టనుండటం విశేషం. చండీగఢ్‌కు చెందిన జస్టిస్ లీసా గిల్ పంజాబ్ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 1990లో పంజాబ్, హర్యానా హైకోర్టులో న్యాయవాదిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆమె, 2014 మార్చి 31న అదే హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుదీర్ఘ కాలం పాటు న్యాయవాదిగా, న్యాయమూర్తిగా విశేష సేవలు అందించిన ఆమె ఇప్పుడు ఏపీ హైకోర్టులో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడ్వకేట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కేవీ రఘు కుమార్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నారాయణతో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ లీసా గిల్‌కు సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీ జెన్‌కో అద్భుత ప్రతిభ

**ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి**

**అధికారులను అభినందించిన సీఎం చంద్రబాబు**

**అమరావతి, మార్చి 13:** ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ విజయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఏపీ జెన్కో ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సాధించి సరికొత్త చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఈ నెల 11వ తేదీన, 6160 మెగావాట్ల ఉత్పత్తితో 93.19 శాతం సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ రికార్డు ఒక్కరోజే సాధించడం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి సాక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడంలో భాగస్వాములైన జెన్‌కో ఎ÷–లాంట్ల కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది, ఉన్నతాధికారులకు, శాఖా మంత్రికి, మొత్తం జెన్‌కో టీమ్‌కు సీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో విద్యుత్ రంగం పుంజుకుని వెలుగులు జిమ్ముతోంది అనేందుకు ఈ ఘనత సాక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో జెన్‌కో సాధించే విజయాలు రాష్ట్రానికి మాత్రమే కాకుండా, దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఒకే రోజు 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించటం జెన్‌కోకి చరిత్రాత్మక ఘనత అని వెల్లడించారు. ఈ విజయంతో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సృష్టించేందుకు సిద్ధమైందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# ఏపీ సమాచార కమిషనర్‌తో పంజాబ్ సీఐసీ భేటీ

**ఆర్టీఐ అమలు, కేసుల పరిష్కారంపై ఇరువురి చర్చ**

**ఒకరినొకరు సత్కరించుకున్న పీఎస్ నాయుడు, ఇంద్రపాల్ సింగ్**

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడును పంజాబ్ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ (సీఐసీ) ఇంద్రపాల్ సింగ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు కమిషనర్లు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు తీరుతెన్నులపై సుదీర్ఘంగా చర్చించారు. ఏపీ సమాచార కమిషన్ పనితీరు, కేసుల విచారణ ప్రక్రియ గురించి పంజాబ్ సీఐసీ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పంజాబ్ రాష్ట్రంలో 'సెకండ్ అప్పీల్' (రెండో అప్పీలు) కేసులను వేగంగా ఎలా పరిష్కరిస్తున్నారో (డిస్పోజల్) ఇంద్రపాల్ సింగ్ వివరించారు. సమాచార హక్కు చట్టాన్ని మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో ప్రభుత్వాల సహకారం ఎంతో కీలకమని ఇరువురు అభిప్రాయపడ్డారు. ఈ భేటీ ద్వారా రెండు రాష్ట్రాల కమిషన్ల మధ్య పనితీరుపై అనుభవాల మార్పిడి జరిగిందని వారు పేర్కొన్నారు. సమావేశం అనంతరం, ఏపీ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ పి.ఎస్. నాయుడు పంజాబ్ సీఐసీ ఇంద్రపాల్ సింగ్‌ను దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా, పంజాబ్ సీఐసీ కూడా నాయుడును గౌరవపూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ కూడా పాల్గొన్నారు.




# అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం

మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశర చేసింది. చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. దీనికోసం 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నారు. మహిళా ఉద్యోగుల కోసం 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణ సౌకర్యాలు కలిగిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నారు. పోలీసు శాఖలో 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంఎ÷–లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలను చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన పనుల కోసం దాదాపు రూ.48 కోట్లను అదనంగా కేటాయించారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని, ఆ లోపు కాలువలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం 'జలధార' కార్యక్రమాన్ని ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ



నిర్ణయాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం. పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్‌లో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు కేటాయింపు, పోలవరం ప్యాకేజ్–64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి లభించింది. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు చేస్తూ ఆమోదించింది. క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15నాటికి సాగునీరు విడుదల చేయాలని ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని ఆదేశించారు. కేబినెట్ అజెండా ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు గ్యాస్ సరఫరా, విద్యుత్ వినియోగంపై చర్చించారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత వల్ల ప్రజలు ఎలక్ట్రిక్ స్టవ్‌ల వైపు మళ్లుతున్నారని, దీనివల్ల విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న ప్రభుత్వ శాఖల పనితీరుపై నివేదికలు విడుదల చేస్తానని.. ఆ ఆధారంగా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని మంత్రులకు దిశానిర్దేశంచేశారు.

# అమరావతిలో దేశంలోనే తొలి 'ఏఐ' క్యాంపస్

- బిట్స్ పిలానీ కీలక నిర్ణయం
- మంత్రి లోకేశ్‌తో బిట్స్ ప్రతినిధుల భేటీ
- రూ. 1000 కోట్ల పెట్టుబడి.. 70 ఎకరాల్లో అత్యాధునిక నిర్మాణాలు..
- 7 వేల మంది విద్యార్థులకు అవకాశం

**అమరావతి:** రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న బిట్స్ పిలానీ దేశంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాంపస్‌గా అవతరించబోతోంది. శుక్రవారం ఉండవల్లిలోని నివాసంలో విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో ఆ సంస్థ ప్రతినిధులు సమావేశమై క్యాంపస్ నిర్మాణ ప్లాన్లను వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం రాబోయే ఐదేళ్లలో రూ. 1000 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రతినిధులు వెల్లడించారు. అధునాతన సాంకేతికతతో పాటు వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్య



సంరక్షణ వంటి రంగాల్లో ఏఐ వినియోగంపై ప్రత్యేక కోర్సులు ఇక్కడ అందుబాటులో ఉండనున్నాయి. మందడం, వెంకటపాలెం మధ్య సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన 70 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్ నిర్మాణం కానుంది. క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ వంటి నెక్స్ట్ జెనరేషన్ కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు ప్రతినిధులు తెలిపారు. రెండు దశల్లో సుమారు 7 వేల మంది విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించేలా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. పర్యావరణహితంగా గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ విధానాలను పాటిస్తూ ఈ నిర్మాణాలను చేపడుతున్నట్లు వారు వివరించారు. మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలతో క్యాంపస్‌ను సిద్ధం చేయాలని, సాధ్యమైనంత త్వరగా తరగతులు ప్రారంభించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణను కలిసిన ప్రతినిధులు, భవనాల డిజైన్లను చూపించారు. రెండున్నరేళ్లలో మొదటి దశ అడ్మిషన్లకు క్యాంపస్ సిద్ధమవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్. చెన్నవీర్, బీఎస్ సహాని తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జువ్వలదిన్నె ప్రైవేటీకరణ కాలేదు..

- అదంతా వైసీపీ దుష్ప్రచారం!
- 7 ఎకరాల్లో మాత్రమే రక్షణ రంగ యూనిట్..
- హార్బర్ ప్రభుత్వ పరిధిలోనే: మంత్రులు
- రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా జగన్ కుట్రలు.. అడ్డుకుంటే ఉపేక్షించం

**అమరావతి, మార్చి 13:** నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రైవేట్ పరం చేస్తున్నామంటూ ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న విమర్శల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ అండ్ కో అసత్య ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. హార్బర్ ఇప్పటికీ ప్రభుత్వ మత్స్య శాఖ ఆధ్వర్యంలోనే ఉందని, మత్స్యకారుల ప్రయోజనాలకే కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని భరో



సా ఇచ్చారు. హార్బర్‌కు సంబంధించిన మొత్తం 114 ఎకరాల భూమిలో కేవలం 7 ఎకరాలను మాత్రమే 'సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ లిమిటెడ్'కు కేటాయించినట్లు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వివరించారు. ఈ సంస్థ ద్వారా సుమారు రూ. 2,500 నుంచి రూ. 3,000 కోట్ల పెట్టుబడి రాష్ట్రానికి వస్తుందని తెలిపారు. ఇది మత్స్యకారులకు ఆధునిక కమ్యూనికేషన్, ఉపగ్రహ సమాచారం మరియు వాతావరణ హెచ్చరికలను అందించడానికి ఉపయోగపడుతుందే తప్ప, వారి వేటను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోదని స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బ్రాండ్‌లను చూసి అంతర్జాతీయ కంపెనీలు వస్తుంటే, పారిశ్రామికవేత్తలను జగన్ జైల్లో పెడతానని బెదిరించడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.

**మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో హార్బర్‌ను పూర్తి చేయని జగన్, ఇప్పుడు మత్స్యకారులను రెచ్చగొట్టడం సిగ్గుచేటని విమర్శించారు. జువ్వలదిన్నె వద్ద ఏర్పాటు కానున్న అటానమస్ షిప్ బిల్డింగ్ యూనిట్ దేశ రక్షణ రంగంలోనే విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని పేర్కొన్నారు. గతంలో మత్స్యకారుల పొట్టకొట్టేలా జీవో నెం. 217 తెచ్చిన చరిత్ర జగన్‌దని, కూటమి ప్రభుత్వం రాగానే వేటలో మరణించిన 95 మంది మత్స్యకారుల కుటుంబాలకు రూ. 4.75 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునే ఏ శక్తినైనా ఉపేక్షించేది లేదని, తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు

- జర్నలిస్టు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- పరిశీలనలో జర్నలిస్ట్ పెన్షన్ స్కీమ్
- వెటరన్ జర్నలిస్ట్ లకు వారు కోరిన జిల్లాలో ఉచిత బస్ పాస్ సౌక్యం కల్పిస్తాం
- జర్నలిస్ట్ లకు త్వరలో శుభవార్త చెప్తాం
- ఏపీఎంపీఏ నేతలతో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**మరావతి :** జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ కొలుసు పార్థసారథి చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలో జర్నలిస్టుల సంక్షేమానికి పలు పథకాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని కొలుసు పార్థ సారథి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం మంత్రిని మీడియా సెంటర్ లో కలసి జర్నలిస్టుల పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ త్వరలోనే తీపి కబురు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ తో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ వెటరన్ జర్నలిస్టులు దూర ప్రాంతాల నుంచి విజయవాడ వచ్చి రాష్ట్ర కార్యాలయంలో బస్ పాసులు తీసుకోవడం వల్ల సొంత జిల్లాల్లో బస్సు సౌకర్యం కల్పించడం లేదని, వారికి సొంత జిల్లాలోనే పాసులు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందిగా మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ వెటరన్ జర్నలిస్టులకు పనిచేసే చోటే బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని కమిషనర్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లో జర్నలిస్టుల సమస్యలపై చర్చించామని త్వరలోనే వారికి శుభవార్త చెబుతామని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం అవార్డుల పంపిణీ తో పాటు ప్రమాద బీమా సౌకర్యం,20 లక్షలకు హెల్త్ కార్డుల పరిమితి పెంచడంతో పాటు పలు జర్నలిస్ట్ సంక్షేమ కార్యక్రమాలపై త్వరలోనే ఇది విధానము ప్రకటిస్తామని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఏ.పి.ఎం.పి. ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్కా రాజేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, విజయవాడ నగర అధ్యక్షులు టి అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీ జి శ్రీనివాసరావుతో పాటు పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ మార్చి13(సమయం న్యూస్)**నిజామాబాద్ జిల్లావర్ని మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కళ్యాణ లక్ష్మి -- షాది ముబారక్ చెక్కుల పంపిణీ, ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండలం నెహ్రూ నగర్ గ్రామంలో నిధులతో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన జనరల్ ఫంక్షన్ హాల్, అలాగే ఉపాధిహామీ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.అనంతరం వర్ని జనరల్ ఫంక్షన్ హాల్‌లో వర్ని మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల కింద 27 మంది లబ్ధిదారులకు రూ.27,03,132 విలువైన చెక్కులు, రుద్రూర్ మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ.21,02,436 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 48 మంది లబ్ధిదారులకు రూ.48,05,568 విలువైన చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వర్ని, రుద్రూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా అవతరించడం చారిత్రాత్మక అవసరం

● కప్పాటి పాండురంగారెడ్డి



**హైదరాబాద్, మార్చి 13సమయం న్యూస్ :** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, శ్రీమతి కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని, నగరంలోని వారి నివాస కార్యాలయంలో తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కప్పాటి పాండురంగారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి నేటి వరకు సాంస్కృతిక చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ జాగృతి, ఇప్పుడు ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయ పార్టీగా రూపాంతరం చెందడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు. "తెలంగాణ అస్థిత్వాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన కవితమ్మ,ఇప్పుడు అదే స్ఫూర్తితో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టుతుండడం హర్షణీయం అని అన్నారు. త్వరలోనే తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా ప్రజల పక్షాన నిలబడి,వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంది" అని పాండురంగారెడ్డి అన్నారు.

## ఆరోగ్య తాండూర్-- అభివృద్ధి తాండూర్ దిశగా ముందుకు సాగాలి:ఎమ్మెల్యే

### 5k రన్ కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి




**తాండూరు, మున్సిపల్ మార్చి,13(సమయం న్యూస్) :** ప్రజాపాలనబిప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాండూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ నుండి విలేమూన్స్ చౌరస్తా వరకు నిర్వహించిన 5ఖ రన్ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...పరిశుభ్రమైన తాండూర్ దిశగా తాండూర్ ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికీ సహకరించాలి.తెలంగాణ ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు, క్రీడాస్ఫూర్తిని పెంచాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు దిశగా 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతిరోజూ వ్యాయామం,క్రీడలు,నడక, ఆటల ద్వారా శారీరక-మానసిక దృఢత్వం పెరుగడంతో పాటు మన నిత్య జీవితం ఆనందదాయకంగా ఉంటుంది.పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంపు దిశగా ప్రతి రోజు అధికారులను,ప్రజలను భాగస్వామ్యం చేయాలనీ ఉద్దేశం 99 డేస్ కార్యక్రమంలో ప్రజలు,అధికారుల భాగస్వామ్యంతో ప్రతిరోజు కార్యక్రమాలను రూపొదించడం జరిగింది. ఆరోగ్య తాండూర్బిఅభివృద్ధి తాండూర్ దిశగా మనందరం పార్టీలకు అతీతంగా కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమీషనర్ మధుసూదన్ రెడ్డి, తాండూర్ ఎమ్మార్వో తారసింగ్,వార్డు కౌన్సిలర్స్,మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది,వాకర్స్ టీం సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు..

## జిల్లాకు వచ్చిన అడిషనల్ డీజీపీ (బెటాలియన్) సంజయ్ కుమార్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ మార్చి13( సమయం న్యూస్).** :శుక్రవారం జిల్లాకు వచ్చిన అడిషనల్ డీజీపీ (బెటాలియన్) సంజయ్ కుమార్ జైన్ ను, పట్టణంలోని అటవీ శాఖ వసతి గృహంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల మొక్కను బహుకరించారు. అడిషనల్ డీజీపీ ను కలిసిన వారిలో కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, తదితరులు ఉన్నారు.

# గ్యాస్ సరఫరాపై అపోహలు వద్దు

- ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు.
- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు
- చర్యలు కఠినంగా ఉంటాయి
- జిల్లాల్లో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి.
- రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.





**నారాయణపేట, మార్చి,13(సమయం న్యూస్) :** గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టా లని, గ్యాస్ సరఫరా పై అపోహలు నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గ్యాస్ సిలిండర్ల పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి ఏర్పడిందని,గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు,ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగుతుందని మంత్రి తెలిపారు.అమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీ లు,ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.జిల్లాలలో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ వీసీ లో నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, పౌర సరఫరాల శాఖ అధికారి బాల్ రాజ్, సైదులు, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మార్చి చివరి నాటికి లక్ష ఇందిరమ్మ ఇండ్లు పూర్తి

● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం , మార్చి 13 : ( సమయం న్యూస్ ) :** మార్చి చివరి నాటికి రాష్ట్రంలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిహాశుక్రవారం కామేపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జాస్తిపల్లి గ్రామంలో 3 కోట్ల 15 లక్షలతో జాస్తిపల్లి నుండి కెప్టెన్ బంజర రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, లాల్యతండ గ్రామంలో 3 కోట్ల 33 లక్షలతో లాల్యతండ ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగన్నాథ తండ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఊటుకూరు గ్రామంలో ముత్యాలంపాడు గుడి నుండి శ్మశాన వాటిక వరకు కోటి 80 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, తాళ్ళగూడెంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి డోర్నకల్ ఆర్ అండ్ బి రోడ్డు వయా టేకులతండ, పింజరిమడుగు, పాతలింగల మీదుగా 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.దీంతో పాటు ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో నిర్మించిన రెండు పడక గదుల నిర్మాణాలను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకులు వైఎస్సార్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లను అవహేళన చేస్తూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు నిర్మిస్తామని హామి ఇచ్చి 2 పర్యాయాలు అధికారంలోకి వచ్చి ఇండ్లు కట్టకుండా మోసం చేశారని మంత్రి మండిపడ్డారు. ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో గత ప్రభుత్వం అసంపూర్తిగా ఉంచిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్లు కూడా నిర్మించలేదని, తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. మార్చి చివరి నాటికి రాష్ట్రంలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. రాబోయే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. పేదింటి మహిళలు ఇబ్బంది పడవద్దని ప్రభుత్వం సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే కోరిన రోడ్డు ఏప్రిల్ నెలలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఊటుకూరు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసి అసంపూర్తిగా ఉంచిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి ఇక్కడ ఉన్న విద్యుత్ సమస్య, ఇతర మౌళిక వసతుల సమస్యలు పరిష్కరించామని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా 5 రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించాలి

●(TSMHPS) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ వసీమ్ విజ్ఞప్తి



**బొంరస్ పేట మండలం, మార్చి,13(సమయం న్యూస్) :** ముస్లింల అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఐదు రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించాలని తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ వసీమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో ముఖ్యమైనదని, ఈ పండుగను తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామాల్లో జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రధాన డిమాండ్లు:పండుగ ప్రయాణాలకు సమయం అవసరం: ఉద్యోగ, ఉపాధి కారణాల వల్ల నగరాల్లో నివసిస్తున్న వేలాది మంది ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకోవడానికి తమ స్వగ్రామాలకు వెళ్లాల్సి ఉంటుందని, కేవలం ఒక్క రోజు సెలవుతో ఇది సాధ్యం కాదని పేర్కొ న్నారు.పండుగకు ముందు మరియు తర్వాత సెలవులు: దసరా, సంక్రాంతి పండుగల సందర్భంగా ఇచ్చినట్లే, రంజాన్ పండుగకు ముందు రెండు రోజులు మరియు పండుగ తర్వాత రెండు రోజులు కలిపి మొత్తం ఐదు రోజుల సెలవులను అధికారికంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**నిరుపేదలకు ప్రయోజనం:** దూర ప్రాంతాలకు ప్రయాణం చేసే పేద, మధ్యతరగతి కార్మికులు మరియు ఉద్యోగులకు ఈ సెలవులు ఎంతో ఉపశమనంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, తెలంగాణలోని గంగా--జమునీ తహజీబ్ సంప్రదాయానికి అనుగుణంగా అందరికీ సమాన గౌరవం ఇవ్వడం అవసరమని, మైనార్టీల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి ఉత్తర్వులు జారీ చేయాలని మొహమ్మద్ వసీమ్ మరియు వికారాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ ముస్తఫా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదు

- ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు..
- హాస్టల్స్ హాస్పిటల్స్ లో ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి..
- జిల్లాలో సరిపడా నిల్వలు..
- యధావిధిగానే సరఫరా జరుగుతుంది..
- సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు..
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా వ్యవహరిస్తాం..
- జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా..
- జిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షించేందుకు
- డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు..
- జిల్లా కలెక్టర్ చైర్మన్, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది సభ్యులతో కమిటీ..




**కరీంనగర్ మార్చి13( సమయ్యం న్యూస్).** :జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. జిల్లాలో గ్యాస్ కు నిలువలు సరిపడా ఉన్నాయని పేర్కొన్నారు. యధావిధిగా సరఫరా జరుగుతూనే ఉందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు సివిల్ సప్లై, రవాణా, విద్య ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.. గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి హాస్టలు పాఠశాల గురుకులాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు.. ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్ల ను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డీఈవో, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ ఓ, సేల్స్ మేనేజర్ హెచ్పీసీఎల్ బిపిసిఎల్ ఎల్పిజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 12వ తేదీన జిల్లాలో కమర్షియల్ గా వాడుతున్న 39 డొమెస్టిక్ సిలిండర్ లను అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా 15 కేసులు నమోదు చేశారని చెప్పారు. గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9154249727లోసంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్ డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగారావు డిసిపి వెంకట్ రమణ జిల్లా వైద్యాధికారి వెంకటరమణ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మ రాధా కిషన్ హరికృష్ణ రావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల ఆర్థిక అభివృద్ధికి 409 యూనిట్ల లక్ష్యం

-- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి,మార్చి 13( సమయం న్యూస్). :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులముల కార్యాచరణ ప్రణాళిక 2025--26లో భాగంగా సంగారెడ్డి జిల్లాకు బ్యాంకు సంబంధిత స్వయం ఉపాధి పథకాల కింద 409 యూనిట్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఇందుకు రూ.821.00 లక్షల ఆర్థిక సహాయం అందించనుండగా, జిల్లాలోని 409 కుటుంబాలకు ఈ పథకాల ద్వారా లబ్ధి చేకూరనుంది. ఈ పథకాల ద్వారా లబ్ధిదారులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

**జిల్లా లక్ష్యాలు..** EV ద్విచక్ర వాహనాలు -- 257 యూనిట్లు

జుఎ మూడు చక్రాల వాహనాలు (సరుకు/ప్రయాణికుల రవాణా) -- 125 యూనిట్లు

సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ సంబంధిత పరికరాలు -- 27 యూనిట్లు

మొత్తం -- 409 యూనిట్లు

**అర్హతలు** ....కుటుంబ వార్షిక ఆదాయం

గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000 లోపు

పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000 లోపు ఉండాలి.

**రవాణా పథకాల కోసం...** 01.07.2025 నాటికి 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి.

వ్యవసాయ ఆధారిత పథకాల కోసం

01.07.2025 నాటికి 21 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి.

సోలార్ యూనిట్ పథకం కోసం కనీసం 2 ఎకరాల భూమి ఉండాలి.బోరుబావిలో నీరు ఉండాలి.

**ఆధార్ కార్డు,రేషన్ కార్డు...** ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవా ద్వారా)

కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తీసినది)

శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాల కోసం)

పట్టాదారు పాస్ పుస్తకం (వ్యవసాయ పథకాల కోసం)

బోరుబావిలో నీరు ఉన్నట్లు పంచాయతీ కార్యదర్శి ధృవీకరణ (సోలార్ యూనిట్ కోసం)

సదరం సర్టిఫికెట్ (దివ్యాంగులకు)పాస్పోర్ట్ సైజ్ ఫోటో జతపరచాలన్నారు.

జుఎ ద్విచక్ర వాహనాల పథకంలో Zomato, Swiggy, Rapido, Uber వంటి సేవల్లో పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కలెక్టర్ తెలిపారు.

**ఇతర నిబంధనలు...** ఒక కుటుంబంలో ఐదేళ్లలో ఒకరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరు చేస్తారనీ,దళిత బంధు పథకం లబ్ధిదారులు అర్హులు కారనీ తెలిపారు.నైపుణ్యం, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందనీ,

రవాణా పథకాల కోసం డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి.మొత్తం లక్ష్యంలో దివ్యాంగులకు 5%, మహిళలకు 33⅓% కేటాయింపు ఉంటుందన్నారు.

అర్హులైన అభ్యర్థులు 17.03.2026 నుండి 24.03.2026 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

దరఖాస్తులు https://tgobmms.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో పూర్తి చేసిన దరఖాస్తును డౌన్లోడ్ చేసుకుని సంబంధిత పత్రాలతో పాటు గ్రామీణ ప్రాంతాల వారు ఎంపీడీవో కార్యాలయానికి, పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు

- జర్నలిస్టు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- ప్రభుత్వ పరిశీలనలో జర్నలిస్ట్ పెన్షన్ స్కీమ్
- వెటరన్ జర్నలిస్ట్ లకు వారు కోరిన జిల్లాలో ఉచిత బస్ పాస్ సౌక్యం కల్పిస్తాం
- జర్నలిస్ట్ లకు త్వరలో శుభవార్త చెప్తాం
- ఏపీఎంపీఏ నేతలతో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి మార్చి13( సమయం న్యూస్) :** జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ కొలుసు పార్థసారథి చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలో జర్నలిస్టుల సంక్షేమానికి పలు పథకాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని కొలుసు పార్ధ సారధి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం మంత్రిని మీడియా సెంటర్ లో కలసి జర్నలిస్టుల పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ త్వరలోనే తీపి కబురు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ తో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ వెటరన్ జర్నలిస్టులు దూర ప్రాంతాల నుంచి విజయవాడ వచ్చి రాష్ట్ర కార్యాలయంలో బస్ పాసులు తీసుకోవడం వల్ల సొంత జిల్లాల్లో బస్సు సౌకర్యం కల్పించడం లేదని, వారికి సొంత జిల్లాలోనే పాసులు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందిగా మంత్రి ని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ వెటరన్ జర్నలిస్టులకు పనిచేసే చోటే బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని కమిషనర్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లో జర్నలిస్టుల సమస్యలపై చర్చించామని త్వరలోనే వారికి శుభవార్త చెబుతామని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం అవార్డుల పంపిణీ తో పాటు ప్రమాద బీమా సౌకర్యం,20 లక్షలకు హెల్త్ కార్డుల పరిమితి పెంచడంతో పాటు పలు జర్నలిస్ట్ సంక్షేమ కార్యక్రమాలపై త్వరలోనే ఇది విధానము ప్రకటిస్తామని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఏ.పి.ఏం.పి. ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్కా రాజేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, విజయవాడ నగర అధ్యక్షులు టి అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీ జి శ్రీనివాసరావుతో పాటు పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

# పదోవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS (144 సెక్షన్) అమలు

- పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్,
- జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలి-ఎస్పీ
- నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS.



**నారాయణపేట, మార్చి,13(సమయం న్యూస్) :** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నారాయణపేట జిల్లా పరిధిలోని 43 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సెక్షన్ 163 దీచీూా (144 సెక్షన్) యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శ్రూూ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు...

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో "షీ" టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు



**బొంరస్ పేట మండలం, మార్చి,13(సమయం న్యూస్) :** బొంరస్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బొట్లవాని తండా గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.విక్రమ్ సింగ్ సమక్షంలో విద్యార్థినులకు మహిళల భద్రత కోసం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం,100 డయల్ సేవలు, "షీ" టీమ్ హెల్ప్లైన్ నెంబర్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా నివారణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై అవగాహన (హెల్ప్లైన్ నం: 1930) వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల( బొట్లవాని తండా)ప్రధానోపాధ్యాయులు ఎస్.విక్రమ్ సింగ్ మరియు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, "షీ" టీం సభ్యులు సావిత్రి ఉన్నారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 దీచీూా అమలు

-- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS



**వికారాబాద్, మార్చి, 13(సమయం న్యూస్) :** జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించబడనున్న పదో తరగతి (SSC) పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 69 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 దీచీూా (పాత సెక్షన్ 144 సిఆర్పిసి ) అమలులో ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు మరియు స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక బందోబస్త్ ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" తెలిపారు.

## ప్రతి వస్తువు కొనేటప్పుడు రశీదు తప్పనిసరి

-చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మి పతి గౌడ్

- ముఖ్యంగా రైతులు నకిలీ విత్తనాలతో మోసపోతుంటారని,ఖరీదు చేస్తున్న విత్తనాలు,

- క్రిమిసంహారక మందులు కోన్నప్పుడు వాటి యొక్క బిల్లు జాగ్రత్తగా పెట్టుకోవాలి




**నారాయణపేట, మార్చి,13(సమయం న్యూస్) :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారం నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆధ్వర్యంలో పేరపళ్ల గ్రామములో "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరింగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ కే. లక్ష్మీపతి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని,ఇందు నిమిత్తం ప్రభుత్వాలు వినియోగదారుల ఫోరమ్‌లను ఏర్పాటు చేసారని,ప్రతి వస్తువు కొనేటప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా వస్తువు కొన్నట్లు నిర్ధారించే రశీదును తప్పనిసరిగా పొందాలని అపుడే వినియోగదారుడు మోసపోయినపుడు వినియోగదారుల రక్షణ చట్టం ధ్వారా న్యాయం పొందవచ్చునని తెలిపారు. ఈ చట్టం సురక్షితమైన ఉత్పత్తులు మరియు సేవలను అందించడం, సరైన సమాచారాన్ని అందించడం,ఫిర్యాదు చేయడానికి హక్కులు కలవని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పేదలకు మరియు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు నకిలీ విత్తనాలతో మోసపోతుంటారని,తాము ఖరీదు చేస్తున్న విత్తనాలు మరియు క్రిమి సంహారక మందులు కొన్నపుడు వాటి యొక్క బిల్లులు జాగ్రత్తగా కాపాడుకోవాలని ఒకవేళ అవి సరిగా పని చేయకపోయినా, విత్తనాలు మొలకెత్తకపోయినా వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలనీ తదుపరి వారు ఎంక్వయిరీ చేసి సంబంధిత కంపెనీలపై కేసులు నమోదు చేసి రైతుకు నష్టపరిహారం ఇప్పిస్తారని వారు తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలను, రసాయనిక ఎరువులను అమ్ముతున్నట్లయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని తెలిపారు. రైతుల సేవ మరియు సమాచార నిమిత్తం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను అప్పక్ పల్లి గ్రామములో ఏర్పాటు చేసి వున్నారని , ఆ కేంద్రం ద్వారా రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని తెలిపారు . ఇట్టి కార్యక్రమానికి జిల్లా పౌర సరఫరాల అధికారి వి. బాల రాజు,స్థానిక సర్పంచు ఎం. ఆంజనేయులు,అగ్రికల్చర్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి నరహరి,పౌర సరఫరాల అనధికారులు బొడ్డు బాలరాజు,మరియు పారా లీగల్ వాలంటీర్లు , గ్రామా ప్రజలు పాల్గొన్నారు .

## గర్భాశయ క్యాన్సర్ నివారణికి హెచ్ పి వి వ్యాక్సిన్

- కామారెడ్డి జిల్లాలో బాలికల ఆరోగ్య రక్షణ కోసం HPV (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది.
- ఈ వ్యాక్సిన్ ప్రస్తుతం బాన్సువాడ MCH ఆసుపత్రి మరియు కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో ఉచితంగా ఇవ్వబడుతోంది.

**కామారెడ్డి మార్చి13( సమయం న్యూస్) :** గర్భాశయ క్యాన్సం మహిళల్లో గర్భాశయపు దిగువ భాగం అయిన సర్విక్స్‌ను ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనల ప్రకారం సుమారు 99.7% గర్భాశయ క్యాన్సర్ కేసులు హ్యూమన్ పాపిలోమా వైరస్ (న్రూఎ) వల్లే సంభవిస్తాయి. సాధారణంగా ఈ వైరస్ ఇన్ఫెక్షన్ చాలా సందర్భాల్లో స్వయంగా తగ్గిపోతుంది. అయితే కొన్ని సందర్భాల్లో అధిక ప్రమాదకరమైన న్రూఎ రకాల ఇన్ఫెక్షన్ కొనసాగితే కాలక్రమేణా క్యాన్సర్‌కు దారితీసే అవకాశం ఉంది. భారతదేశంలో మహిళల్లో గర్భశయ క్యాన్సర్ రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ గా గుర్తించబడింది. 2022 సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 79,103 కొత్త కేసులు మరియు 34,805 మరణాలు నమోదయ్యాయి. ఇందులో ఎక్కువ శాతం కేసులు న్రూఎ టైప్-16 మరియు టైప్-18 వల్ల సంభవిస్తాయి. ఈ రెండు రకాల వైరస్‌లను లక్ష్యంగా చేసుకొని +ఘతీఘ్రంఅశ్రీ (క్వాడ్రివాలెంట్) న్రూఎ వ్యాక్సిన్ తయారు చేయబడింది.

**ఈ వ్యాక్సిన్ ఒక సురక్షితమైన నాన్-లైవ్ రీకాంబినెంట్ వ్యాక్సిన్.**

ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి వైరస్‌పై యాంటీబాడీలు తయారయ్యేలా చేస్తుంది.

భవిష్యత్తులో వైరస్‌కు గురైనా ఈ యాంటీబాడీలు వైరస్ కణాల్లోకి ప్రవేశించకుండా అడ్డుకొని క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

ఈ వ్యాక్సిన్ 14 సంవత్సరాలు పూర్తయి 15 సంవత్సరాలు నిండని బాలికలకు ఇవ్వడం అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. చిన్న వయసులో వ్యాక్సిన్ తీసుకున్నప్పుడు శరీరంలో రోగనిరోధక ప్రతిస్పందన ఎక్కువగా ఏర్పడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా 2006 సంవత్సరం నుండి ఇప్పటివరకు 50 కోట్లకు పైగా డోసులు ఇవ్వబడ్డాయి. అంతర్జాతీయ ఆరోగ్య సంస్థల పర్యవేక్షణలో ఇది పూర్తిగా సురక్షితమని నిర్ధారించబడింది.

సాధారణంగా స్వల్పమైన నొప్పి లేదా ఎర్రబడటం వంటి చిన్నపాటి ప్రభావాలు మాత్రమే కనిపించవచ్చు.

భారత ప్రభుత్వం తాజా శాస్త్రీయ ఆధారాల మేరకు ఒక్క డోసు (0.5 ఎశ్రీ) షెడ్యూల్‌ను అమలు చేస్తోంది. ఒకే డోసు కూడా దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

మొదటి మూడు నెలల పాటు ఈ వ్యాక్సిన్ గుర్తించిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ప్రతిరోజూ అందుబాటులో ఉంటుంది.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చు అయ్యే ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. టీకా వివరాలు ఖ-ఔ×చీ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ లో నమోదు చేయబడతాయి, దీని ద్వారా తల్లిదండ్రులు టీకా సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

టీకా వేయించేటప్పుడు ఆధార్ వంటి ఐడి ప్రూఫ్, మొబైల్ నంబర్ (ారూ నమోదు కోసం) మరియు తల్లిదండ్రుల సమ్మతి పత్రం (జశీఅంవత్) అవసరం ఉంటుంది.

**కానీ కొన్ని పరిస్థితుల్లో టీకా వాయిదా వేయాలి:**

1 గతంలో ఖఅఎ వ్యాక్సిన్‌కు తీవ్రమైన అలెర్జీ (ఖఋజూఫ్రఎశ్రీఖఇఅం) వచ్చినట్లయితే

2. ఆ రోజు తీవ్రమైన జ్వరం లేదా తీవ్రమైన అనారోగ్యం ఉన్నట్లయితే

3. ఇప్పటికే ప్రైవేట్‌లో పూర్తి న్రూఎ వ్యాక్సిన్ తీసుకున్నట్లయితే

జిల్లాలోని తల్లిదండ్రులు తమ 14 సంవత్సరాల బాలికలను సమీపంలోని బాన్సువాడ వీజఎ లేదా కామారెడ్డి ++ఎ ఆసుపత్రులకు తీసుకువచ్చి ఉచితంగా న్రూఎ టీకా వేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఈ టీకా ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చు.

## పదవ తరగతి పరీక్షలకు హాజరవ్వనున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**హైదరాబాద్ మార్చి13( సమయం న్యూస్).** రేపటి నుండి జరగబోయే ఎస్ఎస్సీ పరీక్షల్లో ప్రతీ విద్యార్థి మంచి ప్రతిభ కనబర్చి, విజయం సాధిస్తారని ఆశిస్తున్నాను. జీవితంలో మొదటి పబ్లిక్ ఎగ్జామ్ రాస్తున్నందున.. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను.

# విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల మార్చి 13( సమయం న్యూస్). :** విద్యారంగ అభి వృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగ ర్ లో, నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి భోజనశాల, వంటశాల, అత్యవసర సామాగ్రి నిల్వలు, విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం 3 శాతం పెంపొందిందని, మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులకు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ తో కలిసి పరిశీలించారు. కార్యక్రమం అమలుపై గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/ మున్సిపాలిటీ మేయర్/చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు/ కౌన్సిలర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డులలో 3, 4 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రజలను భాగస్వామ్య లను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. అనం తరం మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి అందిన దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని దేవులవాడ, మందమర్రి, తిమ్మాపూర్, కోటపల్లి ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల అధికారులు ఉపాధ్యాయులు, 14వ డివిజన్ కార్పొరేటర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందించాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.



**వికారాబాద్, మార్చి,13(సమయం న్యూస్) :** శుక్రవారము వికారాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఎం/ఎస్ గుల్షన్ బ్రదర్స్ మరియు ఎం/ఎస్ శ్రీ లక్ష్మీ నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల విక్రయ విధానం, నిల్వలు మరియు రికార్డు లను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయిస్తున్నారా, సరైన బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్, విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సరఫరా చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా నిల్వ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో భాగంగా ఎరువుల విక్రయం ఈ-పాస్ (వ-ూఉూ) యంత్రం ద్వారా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, ఎరువుల బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. దుకాణాల్లో ఉన్న ఎరువుల వాస్తవ నిల్వలను (గ్రౌండ్ బ్యాలెన్స్) కూడా పరిశీలించి రికార్డులతో సరిపోల్చి తనిఖీ చేశారు. అదేవిధంగా పురుగుమందుల విక్రయానికి సం బంధించిన లైసెన్సులు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికేట్లను కూడా పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు మరియు పురుగుమందులు విక్రయిం చాలని, ప్రతి విక్రయాన్ని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్ల వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎ డి ఎ సందీప్ కుమార్ , ఎం ఎ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల నిరోధానికి శాఖల సమన్వయం అవసరం

- అడిషనల్ కలెక్టర్ పాండు

**సంగారెడ్డి, మార్చి 13,(సయం న్యూస్/) :** యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్టమైన చర్యలతో జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ పాండు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌తో కలిసి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ (చీజూ=ఇ) జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండుమాట్లాడుతూ,యువత మాదకద్రవ్యాల రవాణా చేసినా, వినియోగించినా ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలోని అన్ని కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కావొద్దని, ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అర్బన్, రూరల్ అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు, డ్రగ్స్‌వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో డ్రగ్స్, గుడుంబా తదితర మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిరోధక కమిటీలు పటిష్టమైన నిఘాతో పనిచేయాలన్నారు. సమావేశంలో డ్రగ్స్ నిరోధానికి వివిధ కళాశాలలు, వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో గీతం యూనివర్సిటీ, మహేశ్వర మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ విద్యాసంస్థలు, వోక్సెన్ యూనివర్సిటీ ప్రతినిధులు, డీడబ్ల్యువో, డీసీహెచ్ఎస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఆర్టీసీ, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.





## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ మార్చి13( సమయం న్యూస్). :** అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం పట్టణంలోని హమాలివాడలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఆయన పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు, భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో ఇళ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం కాలనీలో పర్యటించిన ఆయన, పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రతి గల్లీలో పారిశుధ్యం మెరుగుపడాలని, మురుగు కాలువల నిర్వహణలో అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, హౌసింగ్ డి.ఈ భగవంత్ రావు, ఏ.ఈ నసీర్, కౌన్సిలర్లు పద్మవర్ రాకేష్, గంట జీవన్, మెస్రం విలాస్, తోకల నరేష్, ఇజ్జగిరి సంజయ్, కాలనీవాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# CDR/IPDR అనాలిసిస్‌పై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం.

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS ఆదేశాల మేరకు DTC DSP శ్రీనివాసులు
- వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం (DPO) కాన్ఫరెన్స్ హాల్‌లో



**వికారాబాద్, మార్చి,13(సమయం న్యూస్) :** జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న జజుచీూ పోలీస్ కానిస్టేబుళ్లు, సిఐ రైటర్లు, రాణూా రైటర్లు కు ఆధునిక దర్యాప్తు విధానాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శిక్షణలో భాగంగా జణ= (ఝశ్రీశ్రీ ణమ్ఖఱశ్రీ =వఱశీ‌తీం) మరియు ఖణ= (×త్‌వతీఅవ్‌ాతీశీశీఎశీశ్రీ ణవ-ఁఖఱశ్రీ =వఱశీతీం) విశ్లేషణ విధానాలు, నేర విచారణలో వీటి ప్రాధాన్యత, అనుమానితుల కాల్ డేటా విశ్లేషణ, ఇంటర్నెట్ వినియోగం ఆధారంగా నేరస్తులను గుర్తించే పద్ధతులు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. అలాగే ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కేసుల దర్యాప్తును వేగవంతంగా మరియు ఖచ్చితంగా ఎలా నిర్వహించాలి అనే విషయాలపై కూడా సిబ్బందికి ప్రాక్టికల్ మరియు కేస్ స్టడీస్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ మాట్లాడుతూ, నేటి కాలంలో నేరాలు ఎక్కువగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధారంగా చేసుకుని జరుగుతున్నందున పోలీస్ సిబ్బంది కూడా అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. జణ= మరియు ఖణ= విశ్లేషణ వంటి పద్ధతులు నేరస్తులను త్వరగా గుర్తించడానికి మరియు కేసులను త్వరితగతిన ఛేదించడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, ఈ విధమైన శిక్షణ కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డీఎస్పీ జానయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, మోమిన్ పేట్ ఇన్స్పెక్టర్ వెంకట్ , ఐటిసిటి ఎస్సై మీనాక్షి , నవాబ్ పేట్ ఎస్సై పుల్లిక్ లు,ఐటిసిటి సిబ్బంది, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# గుమ్మడిదలలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**- ప్రజల అవసరాలకు**
**అనుగుణంగా సేవలు : చైర్మన్ కుమార్ గౌడ్**




**పటాన్ చెరు (గుమ్మడిదల), మార్చి 13 (సమయం న్యూస్):** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు మరియు ఇతర అధికారిక కార్యక్రమాలకు ఆధార్ కార్డు కీలకమైన నేపథ్యంలో గుమ్మడిదల మండల పరిధిలో ఆధార్ సేవలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ, వివరాల సవరణ కోసం ఇతర మండలాలు, మున్సిపాలిటీలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఈ సమస్యను గుర్తించిన మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ సంబంధిత అధికారులతో చర్చించి గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో స్థానిక ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలు సులభంగా అందుబాటులోకి వచ్చాయి. శుక్రవారం నిర్వాహకులు దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సారెడ్డిగారి పద్మ, ఆకుల మాధవి, కత్తుల రమేష్, అభిశెట్టి రాజశేఖర్, మేడిపల్లి మురళి, ఆర్ల కిషన్, బెంబడి సంజీవరెడ్డి, నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, సారెడ్డిగారి వెంకట్రాంరెడ్డి, హుస్సేన్, తుపాకుల రాజు, మద్ది శేఖర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో గుమ్మడిదలలో గందరగోళం

**- వృద్ధుల ఆగ్రహం**



**పటాన్ చెరు (గుమ్మడిదల), మార్చి 13 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని పోస్టాఫీస్ కార్యాలయంలో పెన్షన్ల పంపిణీ విషయంలో శుక్రవారం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి పెన్షన్ పంపిణీ ప్రారంభించామని చెప్పినప్పటికీ 11, 12 తేదీల్లో మాత్రమే కొంతమందికి పెన్షన్లు ఇచ్చి నిలిపివేయడంతో లబ్ధిదారులు అయోమయంలో పడ్డారు. శుక్రవారం ఉదయం పెన్షన్ కోసం పోస్టాఫీస్ వద్దకు పెద్ద సంఖ్యలో వచ్చిన లబ్ధిదారులు గంటల తరబడి ఎదురుచూసినా పెన్షన్ అందక తీవ్ర అసహనానికి గురయ్యారు. గత నెలలో రావాల్సిన పెన్షన్ కూడా అందలేదని, ఈ నెల పెన్షన్ కూడా ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన లబ్ధిదారులు అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. చివరకు కొంతమంది వృద్ధులు జాతీయ రహదారిపైకి వెళ్లి ఆందోళనకు దిగడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెన్షన్ల పంపిణీలో జరిగిన గందరగోళానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకుని తక్షణమే పెన్షన్లు అందజేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

## మాదారంలో ఘనంగా ఏఐఎస్‌ఎస్‌డీ ఆవిర్భావ దినోత్సవం



**పటాన్ చెరు (జిన్నారం), మార్చి 13 (సమయం న్యూస్):** గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామంలో ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ (ఏఐఎస్ఎస్‌డీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎస్‌డీ మాదారం శాఖ అధ్యక్షులు బోడపట్ల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంస్థ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి దళితరత్న డా. కె. అంబదాస్ మాట్లాడుతూ సంస్థలో చేరి సమాజంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎస్‌డీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోడపట్ల సంపత్ కుమార్, అరబ్ గూడెం రాజు, సోలోమన్, బాలయ్య, పాండు, మణిరత్నం, నితిన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "డ్రైడే - ఫ్రైడే"కార్యక్రమం

**పటాన్ చెరు (జిన్నారం), మార్చి 13 (సమయం న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో ఎనిమిదవ రోజు కార్యక్రమాలను శుక్రవారం జిన్నారం పురపాలక సంఘం పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా "డ్రైడే- ఫ్రైడే" కార్యక్రమాన్ని అమలు చేస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. రిజర్వాయర్ల శుభ్రత కార్యక్రమంలో భాగంగా జిన్నారం అక్కమ్మ చెరువు వద్ద పరిసరాలను శుభ్రపరిచారు. మున్సిపల్ సిబ్బంది చెరువు చుట్టుపక్కల ఉన్న చెత్తను తొలగించి స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో హోమ్ కంపోస్టింగ్, ఇంటి వద్ద చెత్తను వేరు చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత కోసం ప్రజలు కూడా సహకరించాలని కోరారు. జిన్నారం పురపాలక సంఘం కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ మరియు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి




**యాలాల మండలం, మార్చి,13 (సమయం న్యూస్) :** శుక్రవారం యాలాల మండల కేంద్రంలో ఏర్పటుచేసిన కళ్యాణ లక్ష్మి ఒ షాదీ ముబారక్ చెక్కులు మరియు రంజాన్ తోఫ పంపిణి కార్యక్రమంలో భాగంగా రంజాన్ తోఫ లబ్దిదారురాలకు యాలాల మండలలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది. తాండూరు ఏ ఎం సి చెర్మెన్ పట్లోళ్ల నర్సింలు, సురేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా మాజీ కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,యాలాల సర్పంచ్ శివయ్య, యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భీమన్న సంగేమ్ హనుమంతన్న ,ఏఎంసీ డైరెక్ట్ కాశీం జెక్కెపల్లి మైపాల్ , సంగేమ్ సత్యనారాయణచెన్నారం మల్లయ్య, గంతల్ మొయినొద్దీన్ యాలాల మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవనూర్ రఫీక్ పాల్గొన్నారు. ఇలాంటి మంచి పథకాలు అమలు చేస్తూ పేదల ముఖలలో చిరునవ్వును చూడడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మరియు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లక్ష్యం.

## మాజీ ఎమ్మెల్యే కొండేగారి రాములు గారి మరణం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్ మార్చి13( సమయం న్యూస్). :** కూలీగా జీవితాన్ని ప్రారంభించి, ఎమ్మెల్యేగా ఎదిగినా ఆయన కొనసాగించిన నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు.

వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, రాములు గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## మున్సిపల్ లో వార్డుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.

- కోస్గి మున్సిపల్ చెర్మెన్ నాగులపల్లి నరేందర్



**కోస్గి మున్సిపల్, మార్చి 13(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులపై ప్రత్యేక దృష్టి సారించనునట్లు మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులో కౌన్సిలర్ కోడిగంటి హరికుమార్ తో కలిసి నూతన బోర్ మోటార్ ద్వారా నీటి కుల్లాయిని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. 9వ వార్డు అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ తీసుకుని ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆనంద్ రెడ్డి,డాకు బాలరాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి పరీక్షలు వేస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు

- తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ సింగ్ శుక్ల

**హైదరాబాద్ మార్చి13( సమయం న్యూస్).** :పరీక్షలను భయపడాల్సిన అంశంగా కాకుండా, తమ జ్ఞానాన్ని ప్రదర్శించుకునే అవకాశంగా భావించి ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు. ఆత్మవిశ్వాసంతో పాటు సానుకూల దృక్పథంతో పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, తమకు సాధ్యమైనంత ఉత్తమంగా రాయాలని గవర్నర్ సూచించారు. విద్యార్థులకు అండగా నిలుస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్రను కూడా ఆయన అభినందించారు. ఎస్ఎస్‌సీ పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థి తమ విద్యా ప్రయాణంలో విజయాన్ని సాధించాలని గవర్నర్ ఆకాంక్షించారు.

## వంట గ్యాస్ పట్ల ప్రజలు ఆందోళన చెడ్డ వద్దు.

- అవసరమైన వంట గ్యాస్ సరఫరా కు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.
- జిల్లా కలెక్టర్ కే హైమావతి.



**సిద్ధిపేట మార్చి13( సమయం న్యూస్).** ప్రభుత్వం జిల్లాకు అవసరమైన వంట గ్యాస్ సరఫరా చేస్తుందని ప్రజలెవరు వంటగ్యాస్ కొరకు ఆందోళన చెందరాదని జిల్లా కలెక్టర్ కే. హైమవతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా ప్రజల ఉద్దేశించిమాట్లాడుతూ మన జిల్లాలో 03 లక్షల 32 వేల 850 డొమెస్టిక్ వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, దాదాపు 1500 కమర్షియల్ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని గతంలో ప్రభుత్వం సరఫరా చేసిన విధంగానే ఇప్పుడు కూడా మన జిల్లాకు అవసరమైన వంట గ్యాస్ ను ప్రభుత్వం ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తుందని అన్నారు. ఎప్పటిలాగే మన జిల్లా ప్రజలకు అవసరమైన స్థాయిలో వంట గ్యాస్ సరఫరా చేస్తున్నందున ప్రజలు అనవసర భయాందోళనలకు గురై ఎక్కువ సిలిండర్ లను బుక్ చేసుకోరాదని అన్నారు. ఎక్కువ సిలిండర్లను బుక్ చేసుకోవడం వలననే ఇబ్బందులు తలెత్తుతాయి కాబట్టి ప్రజలు వంటగ్యాస్ విషయంలో ఎలాంటి ఆందోళన చెం ద రాదని సూచించారు. కమర్షియల్ వంట గ్యాస్ ను కూడా సరఫరా చేస్తామని తెలిపారు.

## జిల్లాలో గృహ వినియోగ ఎచ్ పి గ్యాస్ సరఫరా విధానం సక్రమంగా జరగాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.



**వికారాబాద్, మార్చి,13(సమయం న్యూస్) :** శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని హెచ్‌పీ గ్యాస్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు, పంపిణీ విధానం, బుకింగ్ ప్రక్రియ మరియు వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సరఫరా జరుగుతున్నదా అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. గ్యాస్ బుకింగ్ నుండి డెలివరీ వరకు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సెంటర్‌లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని, ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పరిశీలనలో డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, సంబంధిత శాఖ అధికారులు మరియు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు హాజరుకనున్నా విద్యార్థిని విద్యార్థులకు All The Best

- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్ మున్సిపల్, (మం)మార్చి,13(సమయం న్యూస్)** :రేపటి నుండి జరగబోయే ఎస్ఎస్‌సీ పరీక్షల్లో ప్రతీ విద్యార్థి చక్కని ప్రతిభ కనబర్చి,విజయం సాధిస్తారని మనసారా ఆశిస్తున్నాను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. జీవితంలో మొదటి సారి పబ్లిక్ ఎగ్జామ్ రాస్తున్నందున.. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను మాజీ ఎమ్మెల్యే.

## లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రంజాన్ రేషన్ కిట్ల పంపిణీ




**ఖమ్మం , మార్చి 13 : ( సమయం న్యూస్ ) :** స్థానిక 14వ డివిజన్ పరిధిలోని గొల్లగూడెం ( రాజన్నపేట కాలనీలో ) లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు రంజాన్ రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ .జానీమియా మాట్లాడుతూ తమ సమస్త సభ్యుల సహకారంతో కాలనీలో నిరుపేద కుటుంబాలకు రంజాన్ రేషన్ కిట్లను పంపిణీ చేయడం తమ సౌభాగ్యంగా అభివర్ణించారు. అందరితోపాటు నిరుపేదలు సైతం రంజాన్ పర్వ దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకునే విధంగా తమ సంస్థ చిరు కానుకగా ఈ రంజాన్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వాలంటీర్స్ షేక్ .నజీరుద్దీన్, షేక్ .గౌస్ మియా, షేక్. నజీర్, షేక్ .కన్నం సాహెబ్, షేక్ .చిన్న జానీ మియా, షేక్. షరీఫ్, ఇమామ్, మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## హనుమాజీపేటలో ప్రజలకు అవగాహన కార్యక్రమం



**బాన్సువాడ, మార్చి 13 (సమయం న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు శుక్రవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బాన్సువాడ మండలం హనుమాజీపేట గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన, 6 గ్యారంటీలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వకూడదని సూచించారు. అలాగే యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పాటలు, ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై కూడా ప్రజలకు వివరించారు.

తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రమేష్ రావు, మహేందర్, పోశెట్టి, కాశీరాం, తిరుపతి, లత, లక్ష్మీనారాయణ, నరేష్, సవిత, శిల్ప, దివ్య, రాము పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన యువత క్రీడలలో రాణించాలి.

..సంసద్ ఖేల్ కోఆర్డినేటర్ జనార్ధన్ రెడ్డి..



**కోస్గి మున్సిపల్, మార్చి,13(సమయం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత క్రీడలలో రాణించాలని సంసద్ ఖేల్ కోఆర్డినేటర్ జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోస్గిలో బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ లో భాగంగా కొడంగల్ నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలలో క్రీడల పోటీలను నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆదేశాల మేరకు అన్ని మండలాలలో 16 ఏళ్ల వయసు నుండి 45 ఏళ్ల మధ్యలో ఉన్న క్రీడాకారులు అందరూ తమకు ఆసక్తి ఉన్న ఆటలో పోటీ పడవచ్చునని అన్నారు. వాలీబాల్,క్రికెట్, కబడ్డీ, తదితర క్రీడలలో పాలుపంచుకోవచ్చునని అన్నారు. ఏప్రిల్ 9 నుండి 24 వరకు కొనసాగే ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ లో ప్రవేశం కొరకు క్యూ ఆర్ కోడ్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప్ రెడ్డి,బీడీల శ్రీకాంత్,ప్రశాంత్ కుమార్,కుంద్రు నర్సిములు, అంజయ్య,సీబీ వెంకటేష్,శ్రీకాంత్ గౌడ్, భాస్కర్ రెడ్డి, సంగప్ప,పద్మ బద్రీనాథ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**జిన్నారం, మార్చి 13 (సమయం న్యూస్):** జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు,పోలీసుల వివరాల ప్రకారం జిన్నారం మున్సిపల్ పరిధిలోని దాదిగూడెం గ్రామ శివారులో ఉన్న పాతబడిన వ్యవసాయ బావిలో సుమారు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఎవరో ఇంకా గుర్తించలేదని, అతని వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటరమణారెడ్డి వెల్లడించారు.

# దాచారం గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం

- పైపులు మరమ్మత్తు చేయించిన కౌన్సిలర్ ఇంద్రసేన
- ఇంటింటికీ నీటి సరఫరా పునరుద్ధరణ



**పటాన్ చెరు (జిన్నారం), మార్చి 13 (సమయం న్యూస్):** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని దాచారం గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలో పగిలిపోయిన తాగునీటి పైపులను మరమ్మత్తు చేయించి ఇంటింటికీ నీటి సరఫరా పునరుద్ధరించేందుకు 15వ వార్డు కౌన్సిలర్ ఇంద్రసేన చర్యలు చేపట్టారు. కొంతకాలంగా గ్రామంలో తాగునీటి పైపులు పగిలిపోవడంతో నీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను స్థానికులు కౌన్సిలర్ ఇంద్రసేన దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి పైపుల మరమ్మత్తు పనులు ప్రారంభింపజేశారు. మున్సిపల్ సిబ్బంది పగిలిపోయిన పైపులను సరిచేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో గ్రామ ప్రజలకు తిరిగి ఇంటింటికీ తాగునీరు అందుబాటులోకి వచ్చింది. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన కౌన్సిలర్ ఇంద్రసేనకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇంద్రసేన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# బొంతపల్లి వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం



**పటాన్ చెరు (గుమ్మడిదల), మార్చి 13 (సమయం న్యూస్):** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా దేవస్థానాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. ఆలయం ఆవరణలో నాలుగు ప్రాకారాల నిర్మాణం పూర్తి చేసినట్లు వెల్లడించారు. గతంలో ఆలయ అభివృద్ధి కోసం రూ.50 లక్షల విరాళం అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే ఆలయ ప్రధాన గోపురం నిర్మాణానికి కూడా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మరిన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, షేక్ హుస్సేన్, ఆలయ ఈఓ శశిధర్, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన



**పటాన్ చెరు (గుమ్మడిదల), మార్చి 13 (సమయం న్యూస్):** గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తానని, నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మ అమ్మవారి ఆలయం ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రమవుతుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ లు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో ఐఎన్టియుసి విజయం



**పటాన్‌చెరు, మార్చి 13 (సమయం న్యూస్):** పటాన్‌చెరు ఇండస్ట్రియల్ ఏరియాలోని ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో శుక్రవారం నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి సి అభ్యర్థి, జాతీయ అధ్యక్షుడు డా. జి. సంజీవ రెడ్డి అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఎన్నికలలో మొత్తం 278 ఓట్లు ఉండగా, అందులో 277 ఓట్లు పోలయ్యాయి. ఐఎన్టియుసి తరఫున పోటీ చేసిన డా. జి. సంజీవ రెడ్డి 142 ఓట్లు సాధించగా, సీఐటీయూ ప్యానెల్ తరఫున గౌరవ అధ్యక్షుడిగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, అధ్యక్ష అభ్యర్థిగా మల్లికార్జున పోటీ చేసి 134 ఓట్లు పొందారు. దీంతో డా. జి. సంజీవ రెడ్డి 8 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ విషయాన్ని పరిశ్రమ ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి, సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షుడు కొలుకూరి నరసింహా రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో పరిశ్రమలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజయ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు చంద్రమౌళి, బాలకృష్ణ, మారగారి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీధర్, నాగరాజు గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అంబాసిడర్లచే ప్రచారం

- తమ కళాశాల నుండి ఈ సంవత్సరం 14 మంది అంబాసిడర్లను నియమించాం
- డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి.శ్రీనివాస్ రెడ్డి



**కొడంగల్ మున్సిపల్, మార్చి,13(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల విద్యార్థి అంబాసిడర్లు శుక్రవారం 2026-27 విద్యా సంవత్సరానికి కళాశాలలో ప్రవేశాలకై ప్రభుత్వ కొడంగల్ జూనియర్ కళాశాల లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి అంబాసిడర్ల ద్వారా ప్రచారం ఈ సంవత్సరం కళాశాల విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఒక వినూత్న కార్యక్రమమని, తమ కళాశాల నుండి ఈ సంవత్సరం 14 మంది అంబాసిడర్లను నియమించామని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులే తమ పనితీరుకు సరైన నిదర్శనమన్నారు. తమ కళాశాలలో అత్యున్నత ప్రమాణాలతో విద్యా భోధన జరుగుతున్నదని, కళాశాల కోడ్ 3016 అని, దోస్త్ ప్రవేశాల సమయంలో తమ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి తమ కళాశాలలో చేరాలన్నారు. ఇతర వివరాలకు 8008391979 నంబర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల దోస్త్ ఇంచార్జ్ డా. వి. శ్రీధర్ కుమార్, అధ్యాపకులు బంటు నర్సిములు, పి. నారాయణ, సి. మణికంఠ గౌడ్, టి. రమేష్, ఎస్. బాలమణి, మురళి కృష్ణ గౌడ్ మరియు విద్యార్థి అంబాసిడర్లు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులపై దాడి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా, పోలీసులకు ఫిర్యాదు



**చేవెళ్ల మార్చి 13 (సమయం న్యూస్) :** మొయినాబాద్ గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీలో కంసాలిడేషన్ ఫీ ఎక్కువ వసూలు చేస్తున్నారని జెఎన్టియుకు ఫిర్యాదు చేసిన విద్యార్థులపై కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మరియు ఇతర సిబ్బంది దాడి చేశారు. పదిమంది విద్యార్థులను గదిలో రెండు గంటలు బంధించి, ప్రైవేట్ పార్ట్స్ పై కొట్టారని, ఈ ఘటనపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా నిర్వహించి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ ,అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు రేశ్వంత్ ,చరణ్ గౌడ్ ,వినోద్ నాయుడు, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల నాయకులు, బాధిత విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వెంటనే వైస్ ప్రిన్సిపాల్ మరియు ఇతర సిబ్బందిని అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.



# ‘తెలివితక్కువ జట్టు’ అదే..

## టీమిండియాపై మైఖేల్ వాన్ సంచలన వ్యాఖ్యలు!

**ఢిల్లీ:** టీ20 ప్రపంచకప్‌లో వరుసగా రెండోసారి విశ్వవిజేతగా నిలిచి టీమిండియా చరిత్ర సృష్టించిన వేళ.. భారత జట్టు ప్రస్థానంపై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడాలోకంలో పెను దుమారం రేపుతున్నాయి. సాధారణంగా భారత జట్టుపై ఏదో ఒక విమర్శ చేసే వాన్, ఈసారి మాత్రం దక్షిణాఫ్రికా జట్టును టార్గెట్ చేస్తూ ‘తెలివితక్కువ జట్టు’ అని సంబోధించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. భారత్‌ను టోర్నీ నుంచి తరిమేసే అవకాశం వచ్చినా వాడుకోలేకపోయారంటూ ఆయన చేసిన విశ్లేషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అసలు దక్షిణాఫ్రికాను వాన్ ఎందుకు విమర్శించారు? భారత్ గెలుపు వెనుక సౌతాఫ్రికా చేసిన ఆ ‘పొరపాటు’ ఏంటి? అనేది తెలుసుకుందాం.

టీ20 వరల్డ్ కప్ 2026 విజేతగా భారత్ నిలవడంపై ఇంగ్లాండ్ మాజీ దిగ్గజం మైఖేల్ వాన్ తనదైన శైలిలో స్పందించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన, దక్షిణాఫ్రికా చేసిన ఒక పొరపాటు వల్లే భారత్ కప్ గెలవగలిగిందని విశ్లేషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..”ఈ టోర్నమెంట్‌లో అత్యంత తెలివితక్కువ జట్టు ఏదైనా ఉందంటే అది దక్షిణాఫ్రికానే. సూపర్-8 దశలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఓడిపోయి ఉంటే, భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించేది. కానీ, ఆ మ్యాచ్‌లో గెలిచి టీమ్ ఇండియా రేసులో ఉండేలా సౌతాఫ్రికా అవకాశం కల్పించింది. మీరు ప్రపంచకప్ గెలవాలనుకుంటే, మీకంటే బలమైన జట్టును టోర్నీ ప్రారంభంలోనే ఇంటికి పంపాలి. కానీ సౌతాఫ్రికా ఆ పని చేయలేకపోయింది” అని వాన్ విమర్శించారు. సూపర్-8లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 76 పరుగుల తేడాతో భారీ ఓటమిని మూటగట్టుకుంది. దీంతో నెట్ రన్‌రేట్ దారుణంగా పడిపోయి, భారత్ సెమీస్ అవకాశాలు ప్రమాదంలో పడ్డాయి. అయితే దక్షిణాఫ్రికా చేతిలో వెస్టిండీస్ ఓడిపోవడం భారత్‌కు కలిసొచ్చింది. ఆ తర్వాత జింబాబ్వే, వెస్టిండీస్‌లపై వరుస విజయాలు సాధించి భారత్ సెమీస్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసి, ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి కప్‌ను కైవసం చేసుకుంది. భారత్‌కు అవకాశం ఇచ్చిన దక్షిణాఫ్రికా మాత్రం సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ లాంటి పటిష్టమైన జట్టుకు లైఫ్ లైన్ ఇవ్వడమే దక్షిణాఫ్రికా చేసిన పెద్ద తప్పని మైఖేల్ వాన్ ఎద్దేవా చేశారు.




# ఐపీఎల్ 2026 కష్టమే..

## ఆందోళనలో ప్రాంఛైజీలు!

### క్రీడా రంగాన్ని కలవరపెడుతోన్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం

### రాబోయే ఐపీఎల్ సీజన్‌పై ఆందోళనలు

### ఇప్పటికే శ్రీలంక-అఫ్గానిస్థాన్ సిరీస్ వాయిదా


**ముంబై:** పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ వాతావరణం క్రీడా రంగాన్ని కలవరపెడుతోంది. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచ కప్ 2026 అనంతరం వెస్టిండీస్, దక్షిణాఫ్రికా జట్లు స్వదేశం వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడటంతో.. రాబోయే ఐపీఎల్ సీజన్‌పై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విదేశీ క్రికెటర్ల ప్రయాణంపై ప్రాంఛైజీలు ఆందోళనలో ఉన్నాయి. వాయు మార్గాల మూసివేత కారణంగా డారెన్ సామి, క్వింటన్ డికాక్ వంటి దిగ్గజ ఆటగాళ్లు కోల్‌కతాలో చిక్కుకుపోయారు. ఇంగ్లాండ్ జట్టును ముందుగా పంపి.. తమను ఆలస్యం చేయడంపై ఐసీసీపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం దుబాయ్, దోహా వంటి కీలక రవాణా కేంద్రాల్లో విమానాలపై ఆంక్షలు ఉండటంతో.. ఈ నెల 28న ప్రారంభం కానున్న ఐపీఎల్ కోసం విదేశీ ఆటగాళ్లు సమయానికి చేరుకోవడం కష్టంగా మారింది. ఇప్పటికే శ్రీలంక-అఫ్గానిస్థాన్ సిరీస్ వాయిదా పడటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ముఖ్యంగా వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ఆటగాళ్ల రాకపై ఫ్రాంఛైజీలు ఆందోళన చెందుతున్నాయి. విమాన ఛార్జీలు భారీగా పెరగడం యాజమాన్యాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోంది. అయితే చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ మాత్రం అకీల్ హొసేన్, బ్రెవిస్ వంటి ఆటగాళ్లు సకాలంలో జట్టుతో కలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు వంట గ్యాస్ కొరత కారణంగా జట్లకు ఆతిథ్యమిచ్చే హోటళ్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత పరిస్థితులను పర్యవేక్షిస్తున్న బీసీసీఐ.. కేవలం మొదటి 20 మ్యాచ్‌లకు మాత్రమే షెడ్యూల్‌ను ప్రకటించింది. దేశంలోని వివిధ రాష్ట్రాల ఎన్నికలు మరియు అంతర్జాతీయ ఉద్రిక్తతలను దృష్టిలో ఉంచుకుని మిగతా షెడ్యూల్‌ను ఖరారు చేయనుంది. ఐపీఎల్ 2026 ప్రారంభ మ్యాచ్ ఈ నెల 28న డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరగనుంది. రెండో మ్యాచ్ వాంఖడే స్టేడియంలో జరగనుండగా.. ముంబై, కోల్‌కతా ఢీకొట్టనున్నాయి. టోర్నీ వాయిదా పడుతుందనే ప్రచారాన్ని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా కొట్టిపారేశారు. షెడ్యూల్ ప్రకారమే ఐపీఎల్ జరుగుతుందని, ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి బోర్డు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# పాకిస్థాన్ ప్లేయర్ కొనుగోలు ఎఫెక్ట్..

## సన్‌రైజర్స్ లీడ్స్ ‘ఎక్స్’ అకౌంట్ సస్పెండ్!

**ఢిల్లీ:** మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని టీమ్‌లు మ్యాచ్‌లకు సంసిద్ధమవుతున్నాయి. ఈ సారి ఎస్ఆర్‌హెచ్ ఎలాగైన కప్పు కొట్టాలని ఫ్యాన్స్ ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ సన్‌రైజర్స్ ఫ్రాంచైజీపై అనేక విమర్శలు వచ్చాయి. కావ్యా మారన్‌పై ఫ్యాన్స్ ఫుల్ ఫైర్ అవుతున్నారు. ఎందుకంటే.. ఇంగ్లండ్ వేదికగా జరగనున్న ‘ది హండ్రెడ్’ ప్లేయర్ల వేలం పాటలో పాకిస్థాన్ మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ అనుబంధ జట్టు అయిన సన్‌రైజర్స్ లీడ్స్ కొనుగోలు చేసింది. అబ్రార్‌ను ఏకంగా 1.90 లక్షల పౌండ్లకు (సుమారు ₹2.34 కోట్లు) దక్కించుకుంది. భారత యాజమాన్యం కలిగిన ఈ జట్టు పాక్ ఆటగాడిని కొనుగోలు చేయడం ఇదే తొలిసారి. ఇక ఈ వార్త సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను బహిష్కరించాలని.. ఫ్రాంచైజ్, సహ యజమాని కావ్యా మారన్ ఇద్దరూ తీవ్ర విమర్శలకు గురయ్యారు.

ఈ క్రమంలోనే సోషల్ మీడియా వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై, యజమాని కావ్యా మారన్‌పై నెటిజన్లు తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. ‘బాయ్‌కాట్ సన్‌రైజర్స్ హైదరాబాద్’ హ్యాష్‌ట్యాగ్ వైరల్‌గా మారింది. ఇంతలో మరో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ వివాదం మధ్య సన్‌రైజర్స్ లీడ్స్ ఖాతా సస్పెన్సన్‌కు గురవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ అకౌంట్‌ను ఓపెన్ చేస్తే.. “ఎక్స్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ ఖాతా సస్పెండ్ చేయబడింది” అనే సందేశం వినియోగదారులకు కనిపిస్తోంది. ఈ అంశంపై మేనేజ్‌మెంట్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ సస్పెన్షన్‌కు, అబ్రార్ అహ్మద్ కొనుగోలుకు గల సంబంధంపై ఎక్స్ యాజమాన్యం సైతం సరైన వివరణ ఇవ్వలేదు. దీంతో ఈ టాపిక్ కాస్త మరింత హాట్ హాట్‌గా మారింది. కాగా.. ప్రస్తుతం సన్‌రైజర్స్ యాజమాన్యం (సన్ గ్రూప్) ఇంగ్లాండ్‌లోని ‘ది హండ్రెడ్’ లీగ్‌లో సన్‌రైజర్స్ లీడ్స్ (గతంలో నార్తర్న్ సూపర్‌చార్జర్స్) పేరుతో కొత్త ఫ్రాంచైజీని కొనుగోలు చేసింది.




# వరల్డ్‌కప్ విజయం మీ అందరిది

టీ20 సంచలనంగా భారత జట్టులో పాతుకుపోయిన సూర్యకుమార్ యాదవ్ సారథిగానూ హిట్టయ్యాడు. పొట్టి క్రికెట్‌లో భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన సూర్య.. సొంతగడ్డపై భారత్‌కు పొట్టి ప్రపంచకప్ అందించిన తొలి కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. ప్రపంచకప్ గెలిచిన తర్వాత మైదానంలో భారత ఆటగాళ్లు కొందరు తమ ప్రియురాళ్లతో సంబురాలు చేసుకోవడంపై దుమారం రేగుతున్న వేళ.. ఈ విజయంలో అభిమానులకూ భాగముందని చెబుతున్నాడు సూర్య. నరేంద్ర మోడీ స్టేడియంలో మార్చి 8న న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత జట్టు వరుసగా రెండోసారి పొట్టి కప్‌ను ఒడిసిపట్టింది. మరే ఆతిథ్య జట్టుకు సాధ్యమవ్వని విధంగా.. సొంతగడ్డపై పొట్టి వరల్డ్‌కప్‌ను పట్టేసింది. సారథిగా దేశానికి వరల్డ్‌కప్ అందించిన సూర్యకుమార్ యాదవ్ దిగ్గజాల సరసన చేరాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ట్రోఫీని నిలబెట్టుకున్న మొదటి జట్టుగా టీమిండియా గుర్తింపు సాధించడంలో కీలకమైన ఈ మిస్టర్ 360 ప్లేయర్.. వరల్డ్‌కప్ విజయం అందరిదీ అంటున్నాడు. ‘ప్రియమైన భారత జట్టు అభిమానులరా.. మొదటగా మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మీ మద్దతు, ఆశీర్వాదం వల్లనే మేము ఇక్కడ ఉన్నాం. ఈ వరల్డ్‌కప్ ట్రోఫీ యావత్ దేశానికి చెందుతుంది. మేము గెలిచినా.. ఇది మా ఒక్కరి విజయమే కాదు. వరల్డ్‌కప్ గెలవాలనేది మనదేశంలో బ్యాట్ పట్టుకున్న ప్రతి చిన్నారి కల. స్టేడియానికి భారీగా తరలివచ్చే అభిమానులకు ఈ ట్రోఫీ చెందుతుంది.


## భారత్‌లో క్రికెట్ ఒక భావోద్వేగం..



# వరల్డ్‌కప్ స్టార్ బౌలర్‌కు బంపరాఫర్..

# ఇక ఐపీఎల్‌లో వికెట్ల వేటే!

పొట్టి వరల్డ్‌కప్‌లో వికెట్ల వేటతో అదుర్స్ అనిపించిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబని (దీశ్రీవంంఱఅస్త్ర వీబఓ్ఝతీ్ఝఎ్ఝఅఱ)కి బంపరాఫర్ వచ్చింది. సంచలన బౌలింగ్‌లో స్టార్ బ్యాటర్లను వణికించిన ఈ ఆఫ్రికా ఆటగాడికి ఐపీఎల్ అవకాశం వచ్చింది. మార్చి 28 నుంచి మొదలయ్యే19వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖశీ్రీఎ్ఝ ఖఅఱస్త్రష్ట్ర =ఱఎవతీం) తరఫున ఈ పొడగరి పేసర్ ఆడనున్నాడు. జింబాబ్వే స్టార్ తమ గూటికి చేరాడనే విషయాన్ని శుక్రవారం కోల్‌కతా యాజమాన్యం ఎక్స్ వేదికగా పంచుకుంది. ఐసీసీ పురుషుల పొట్టి ప్రపంచకప్‌లో జింబాబ్వే విజయాల్లో కీలకమైన బ్లెస్సింగ్ ముజరబని ఇక ఐపీఎల్‌లో చెలరేగనున్నాడు. వరల్డ్‌కప్‌లో సత్తా చాటి13 వికెట్లతో రెండో స్థానంలో నిలిచిన ఈ పేసర్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ పట్టేసింది. విండీస్ పేసర్ షమర్ జోసెఫ్ స్థానంలో ముజరబనికి చోటు కల్పించినట్టు కేకేఆర్ వెల్లడించింది. పద్దెనిమిదో సీజన్‌లో బ్యాకప్‌గా రాయల్ ఛాలెంజర్స్ జట్టుతో చేరిన ముజరబని.. ఈసారి ఊదా, పసిడి రంగు జెర్సీతో మైదానంలోకి దిగనున్నాడు. ఐపీఎల్ తొలి దశ షెడ్యూల్ విడుదల కావడంతో మార్చి 17న ముజరబని కోల్‌కతా స్క్వాడ్‌లో కలువనున్నాడు. ప్రతిభావంతుడైన ఈ పొడగరి పేసర్ రాకతో కోల్‌కతా నైట్ రైడర్స్ పేస్ దళం పటిష్టంగా మారనుంది. ఎందుకంటే.. మినీ వేలంలో రూ.9.20 కోట్లకు ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కొన్న కోల్‌కతా.. బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసకు నిరసనగా అతడిని వదిలేసింది. ముస్తాఫిజుర్ స్థానంలో మరొకని తీసుకోలేదు. కానీ, వరల్డ్‌కప్‌లో 13 వికెట్లతో మెరిసిన ముజరబని ఈసారి తమ తురుపుముక్క అవుతాడని కోల్‌కతా భావిస్తోంది. ముజరబని, హర్షిత్ రానా, వైభవ్ రానా, ఉమ్రాన్ మాలిక్, ఆకాశ్ దీప్, కార్తిక్ త్యాగి, ప్రశాంత్ సోలంకీలతో కేకేఆర్ పేస్ దళం పటిష్టంగా కనిపిస్తోంది.





# ఏ బట్టలు వేసుకోవాలో మాకు తెలుసు

**- రాశి ఖన్నా**

'ఏ అమ్మాయికి అయినా తనకు కంఫర్ట్ గా ఉండే దుస్తులు ధరించే స్వేచ్ఛ ఉంటుంది. ఎలాంటి డ్రెస్ వేసుకోవాలనేది అమ్మాయి ఇష్టం. మేము ఏ దుస్తులు ధరిస్తే మీకేంటి' అంటూ ఫైర్ అయ్యారు నటి రాశి ఖన్నా. తాజాగా ఆమె నటించిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దుస్తులకు సంబంధించి, పెళ్లి గురించి అడిగిన ప్రశ్నలకు రాశి ఇలా సమాధానమిచ్చారు. 'నా పెళ్లి ఎప్పుడో నాకే తెలియదు. ప్రేమ వివాహమా, పెద్దలు కుదిర్చిన పెళ్లా అన్నది కూడా తెలీదు. ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉన్నా. పెళ్లికి టైం లేదు' అన్నారు. పెళ్లి తర్వాత నటిస్తారా? అన్న ప్రశ్నకు 'పెళ్లి తర్వాత కూడా అమ్మాయిలు వర్క్ చేయాలి. నటనకు ఎందుకు దూరమవ్వాలి' అని ప్రశ్నించారు.

## నటనకు ప్రాధాన్యం కనిపిస్తుంది

'గత చిత్రాల ఫలితం గురించి ఇప్పుడు అనవసరం. ప్రస్తుతం నా దృష్టి అంతా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపైనే. ఇందులో నాతోపాటు శ్రీలీలే కూడా ఉంది. క్యారెక్టర్ లెంగ్త్ ఎవరిది ఎంత అనేది కరెక్ట్‌గా తెలియదుగానీ ఇద్దరం ఇందులో హీరోయిన్లమే. పాత్రలకు మంచి స్కోప్ ఉంది. ఇందులో మా ఇద్దరి నటనకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది.



# కొడుకు కన్నా పదేళ్లు పెద్దోడితో బాలీవుడ్ హాట్ భామ డేటింగ్

బాలీవుడ్ స్టార్ మలైకా అరోరా వ్యక్తిగత జీవితం గురించి మరోసారి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. తాజాగా జరిగిన ఒక వేడుకలో మలైకా తన రూమర్డ్ బాయ్‌ఫ్రెండ్ హర్ష్ మెహతాతో కలిసి కనిపించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల జరిగిన నటి కృతికా కమ్రా -- టీవీ హోస్ట్ గౌరవ్ కపూర్‌ల గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్‌లో మలైకా సందడి చేశారు. అయితే, ఆమె ఒంటరిగా కాకుండా తన రూమర్డ్ ప్రియుడు హర్ష్ మెహతాతో కలిసి ఈ వేడుకకు హాజరుకావడం విశేషం. కానీ, అక్కడే ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది.



## కెమెరా కళ్లకు చిక్కకుండా..

ఈ స్టార్-స్టడెడ్ పార్టీలో మలైకా అరోరా ఎప్పటిలాగే తన సిల్వర్ కలర్ స్టైలిష్ దుస్తుల్లో రెడ్ కార్పెట్ మీద కెమెరాలకు ఫోజులిచ్చారు. అయితే, ఆమె ప్రియుడు హర్ష్ మెహతా మాత్రం మీడియా కంటపడకుండా ఉండటానికి ప్రయత్నించారు. ఆయన మెయిన్ గేట్ నుంచి కాకుండా, బ్యాక్ డోర్ నుంచి వేదికలోకి ప్రవేశించినట్లు సమాచారం. హర్ష్ మెహతా కెమెరాల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, అక్కడున్న ఫోటోగ్రాఫర్స్ ఆయన్ని వదల్లేదు. వేదిక లోపలికి వేగంగా వెళ్తున్న ఆయన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకే పార్టీలో ఉన్నప్పటికీ, మలైకా -- హర్ష్ కలిసి ఫోటోలకు పోజులు ఇవ్వకపోవడం పట్ల నెటిజన్లు రకరకాలుగా చర్చించుకుంటున్నారు.

## ఎవరీ హర్ష్ మెహతా?

మలైకా అరోరా గతంలో నటుడు అర్జున్ కపూర్‌తో డేటింగ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల ఆమె ఒక వజ్రాల వ్యాపారి అయిన హర్ష్ మెహతాతో ప్రేమలో ఉన్నట్లు పుకార్లు వస్తున్నాయి. వీరిద్దరూ గతంలో కొన్ని మ్యూజిక్ కాన్సర్ట్లలో, ప్రైవేట్ ఈవెంట్లలో కలిసి కనిపించారు. ఇప్పటివరకు మలైకా తన రిలేషన్‌షిప్‌పై అధికారికంగా స్పందించనప్పటికీ, తాజా సంఘటనతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే వార్తలకు మరింత బలం చేకూరినట్లయిందని సోషల్ మీడియా కోడై కూస్తుంది. మలైకా అరోరా కొడుకు వయస్సు 23 అయితే, ఆమె రూమర్డ్ లవర్ వయస్సు 33, ఆమె వయస్సు 52 ఏళ్లు.. తన కొడుకు కంటే పదేళ్లు పెద్దవాడితో ఈ బాలీవుడ్ హాట్ భామ డేటింగ్ చేస్తుంది నెట్టింట జోరుగా చర్చ జరుగుతుంది.

# ఉస్తాద్ భగత్ సింగ్ టికెట్ ధరల పెంపు

## మొదటి పదిరోజులకు అనుమతించిన ఏపీ ప్రభుత్వం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న భారీ ప్రతిష్టాత్మక చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదల సమయం దగ్గరపడుతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం తారస్థాయికి చేరింది. ఈ క్రమంలో, సినిమా విడుదల సందర్భంగా ప్రేక్షకులకు మెరుగైన థియేటర్ అనుభవాన్ని అందించేందుకు, డిమాండ్‌కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టికెట్ ధరలను పెంచుకునేందుకు వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తొలి 10 రోజుల పాటు ప్రత్యేక ధరలను అమలు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్స్ సాధారణ టికెట్ ధరపై అదనంగా 100 రూపాయలు పెంచుకునే అవకాశం కల్పించారు. మల్టీప్లెక్స్‌లలో టికెట్ ధరపై అదనంగా 125 రూపాయలు పెంచుకోవచ్చు. సినిమా విడుదల రోజైన మార్చి 19న ఉదయం 4 గంటల సమయంలో అదనపు షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ ప్రత్యేక షోలకు టికెట్ ధరను 500 రూపాయలుగా నిర్ణయించారు. ఈ ధరల పెంపు కేవలం మొదటి 10 రోజుల వరకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ సినిమాను చూసేందుకు అభిమానులు ఇప్పటికే టికెట్ల కోసం క్యూ కడుతున్నారు. ధరల పెంపుపై ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నిర్మాతలకు, థియేటర్ యజమానులకు కొంత ఊరట లభించనుంది.






# అనసూయపై అసభ్యకర పోస్టులు

నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్‌పై గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా సాగుతున్న వేధింపుల పర్వంలో కీలక మలుపు చోటుచేసుకుంది. ఆమెపై అసభ్యకర పోస్టులు పెడుతూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ఓ వ్యక్తిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎట్టకేలకు కటకటాల వెనక్కి నెట్టారు. కడప జిల్లాకు చెందిన జనార్ధన్ అనే వ్యక్తి అనసూయను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో వికృత చేష్టలకు పాల్పడ్డాడు. కేవలం తన సోషల్ మీడియా ఖాతాలకు వ్యూస్, ఫాలోయింగ్ పెంచుకోవాలనే దురాలోచనతో అనసూయకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను మార్ఫింగ్ చేయడం లేదా అసభ్యకరమైన రీతిలో ఎడిట్ చేయడం వంటి పనులు చేశాడు. అభ్యంతరకరమైన వ్యాఖ్యలతో ఆమె ప్రతిష్టకు భంగం కలిగించేలా పోస్టులు పెడుతూ వికృతానందం పొందేవాడు. తనపై జరుగుతున్న ఈ డిజిటల్ దాడిని తీవ్రంగా పరిగణించిన అనసూయ, గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు, సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు జనార్ధన్‌ను గుర్తించారు. కడపలో ఉన్న అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, తనే ఆ పోస్టులు పెట్టినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కేవలం ఆన్‌లైన్ రీచ్ కోసమే సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకున్నట్లు నిందితుడు అంగీకరించాడు. ప్రస్తుతం జనార్ధన్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, లోతైన విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**



# ఏపీ మాజీ డీజీపీ దొర మృతి

**అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి**

**వివిధ హోదాల్లో పోలీస్ శాఖలో కీలక పదవుల నిర్వహణ**

**హైదరాబాద్,మార్చి13:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్. జె. దొర మరణించారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్నారు. అనంతరం ఇంటికి తిరిగి వెళ్లారు. ఇంట్లో బాత్‌రూమ్‌లో ఆయన పడిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ని నిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలుస్తోంది. 1965 ఐపీఎస్ బ్యాచ్ అధికారి హెచ్.జె.దొర. 1996 నుంచి 2002 వరకు ఉమ్మడి ఏపీ డీజీపీగా దొర విధులు నిర్వహించారు. ఈ సమయంలో ఉమ్మడి ఏపీలో నక్సలైట్లను అణిచి వేయడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే సీఐఎస్ఎఫ్ డీజీగా, విజిలెన్స్ కమిషనర్‌గా సైతం దొర పని చేశారు. 943లో శ్రీకాకుళంలో హెచ్.జె.దొర జన్మించారు. తన సుదీర్ఘ జీవితకాలంలో దాదాపు 40 ఏళ్ల పాటు పోలీస్ విభాగంలో వివిధ హోదాల్లో ఆయన సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మొదట అడిషనల్ డీజీపీగా అనంతరం డీజీపీగా దొర బాధ్యతలు చేపట్టారు. 2002లో డిప్యూటేషన్‌పై దేశ రాజధాని న్యూఢిల్లీలో సీఐఎస్ఎఫ్ డీజీగా పని చేశారు. పోలీసు శాఖతోపాటు క్రీడారంగంలోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఇండియన్ ఒలంపిక్స్, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. 1993లో పీపుల్స్ వార్ గ్రూపు లక్ష్యంగా చేసుకున్న 40 మంది పోలీసు అధికారుల జాబితాలో హెచ్.జె.దొర పేరు కూడా ఉంది. రాష్ట్రపతి చేతుల మీదుగా ఆయన పోలీస్ మెడల్ అందుకున్నారు.

## సిఎంలు, ప్రముఖుల సంతాపం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీసుశాఖకు బ్రాండ్ క్రియేట్ చేయడంలో హెచ్‌జే దొర కీలక పాత్ర పోషించారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. నక్సల్స్ సమస్య పరిష్కరించడంలో సమర్థంగా వ్యవహించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా, డీజీపీగా హెచ్‌జే దొర సేవలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖలో పలు సంస్కరణలు తీసుకురావడంలో, పోలీసు శాఖను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. దొర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సీఎం రేవంత్ తెలియజేశారు. హెచ్.జె.దొర మృతి పట్ల వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్, పోలీస్ సంక్షేమ సంఘం సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## 33 కిలోల గంజాయి స్వాధీనం

**నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**అల్లూరి,మార్చి13:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 33 కేజీల గంజాయిని పోలీసుల స్వాధీనం చేసి, నలుగురిని అరెస్టు చేసినట్లు సీఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో కొయ్యూరు మండలం చీడిపాలెం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆటో, బైక్‌పై అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టుకుని తనిఖీ చేయగా.. ఆటోలో రెండు గోనె సంచుల్లో ఉన్న 33.245 కేజీల గంజాయిని ఉన్నట్లు గుర్తించామన్నారు. గంజాయి రవాణా చేస్తున్న మసాడ బాబ్జి, పాంగి సింహాచలం, గంగుల సూర్య ప్రతాప్‌రెడ్డి, వంటాకుల రాజుబాబు అనే నలుగురిని అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసరావు వెల్లడించారు. నిందితులు ఒడిశా నుంచి గంజాయిని కొనుగోలు చేసి సామర్లకోట ప్రాంతానికి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. వారి వద్ద నుంచి ఆటో, బైక్, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## గ్యాస్ అక్రమ నిల్వలు స్వాధీనం




**తిరుపతి,మార్చి13 :** గ్యాస్ కొరత కలవరపెడుతున్న వేళ.. ఏపీలోని తిరుపతి నగర శివారులో భారీగా గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు బయటపడ్డాయి. అవిలాల పంచాయతీ పరిధిలో దాదాపు 400 గ్యాస్ సిలిండర్లను పౌరసరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసినట్లు సమచారం అందుకున్న జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచల రాజు తన సిబ్బందితో వెళ్లి సోదాలు నిర్వహించారు. గో గ్యాస్ పేరుతో గోదాముల్లో సిలిండర్లు నిల్వ చేసినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వైకాపా హయాంలో గో గ్యాస్ పేరుతో తిరుమలకు అక్రమంగా గ్యాస్ సరఫరా అయినట్లు గుర్తించారు. గో గ్యాస్ సంస్థకు 2019 వరకే గ్యాస్ సరఫరా అనుమతులున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## భక్తులపైకి దూసుకెళ్లిన బొలెరో

**శ్రీశైలం,మార్చి13:** శ్రీశైల మహాక్షేత్రంలోని టోల్ గేట్ వద్ద భక్తులపైకి బొలెరో వాహనం అదుపుతప్పి దూసుకెళ్లింది. వాహనం బ్రేక్ ఫెయిలై కూడలి వద్ద కొందరు కన్నడ భక్తులను ఢీకొడుతూ ముందుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వీరిని దేవస్థానం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఉగాది మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి అధిక సంఖ్యలో కన్నడ భక్తులు వస్తున్నారు. ఈ క్రమంలో కొందరు గాయపడ్డారు. బొలెరో దూసుకు వస్తుండడం గమనించి భక్తులు పక్కకు తప్పుకోవడంతో ముప్పు తప్పింది.

# నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

- **అల్లూరు జిల్లా గిరిజనలతో నేడు పవన్ భేటీ**




**అమరావతి, మార్చి 13 :** మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించనున్నారు. తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం 'పీఎం జన్ మన్' (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలి నడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నిర్మాణం పూర్తయిన రహదారులను గిరిజనుల సమక్షంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పర్యటన చివరలో గిరిజనులతో కలిసి పవన్ కళ్యాణ్ మధ్యాహ్న భోజనం చేస్తారు. అధ్యక్షుడి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో జనసైనికులు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# రైతుల కోసం అనేక కార్యక్రమాలు

- **పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణాకు తరలింపు**
- **అన్నదాత సుఖీభవ కింద రైతు ఖాతాలో ఏటా 20వేలు జమ**
- **సూరంపల్లిలో అన్నదాత సుఖీభవను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**




**విజయవాడ,మార్చి13 :** రాష్ట్రంలోని రైతులను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఒక్కో రైతుకు రూ. 6వేలు ఇస్తున్నామన్నారు. రైతు ఖాతాలో ఏటా రూ.20 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. కేంద్రం రూ. 6 వేలు ఇస్తే.. మేం రూ.14 వేలు ఇస్తున్నామని చెప్పారు. శుక్రవారం కృష్ణాజిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని సూరంపల్లిలో అన్నదాత సుఖీభవ, పీఎం సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని.. రైతుల ఖాతాల్లోకి ఈ పథకానికి సంబంధించిన నిధులు విడుదల చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రైతులు సైతం టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నారన్నారు. రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పంటలకు సమయానికి సాగునీరు ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపామని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రధాని మోదీ అసోంలో ఉండి దేశంలోని రైతులందరి ఖాతాల్లో నగదు వేశారని.. ఇది టెక్నాలజీకి ఉండే మహిమ అని వివరించారు. అదే సమయంలో కేంద్రం ఇవ్వాల్సిన నగదు అక్కడ విడుదల చేస్తే.. మనం ఇక్కడ విడుదల చేశామని సీఎం చెప్పారు. అవన్నీ మీ ఖాతాల్లో ఇప్పుడు పరిశీలించుకునే పరిస్థితికి వచ్చిందంటే.. టెక్నాలజీ ఏ విధంగా పని చేస్తుందో మీరందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజు ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగి మళ్ళీ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడంతోపాటు రైతుల్ని పూర్తిగా ఆదుకుంటామని మాట ఇచ్చామని చెప్పారు. అందుకే సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఇంకొన్ని సంక్షేమ కార్యక్రమాలు హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ఆ తర్వాత బీజేపీ కూడా కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పాటయ్యామని సీఎం చంద్రబాబు వివరించారు. గడిచిన ప్రభుత్వం ఏ విధంగా దగా చేసిందనే విషయాలు కూడా మనం ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ?ఈ రోజు మూడో విడతలో 46,85000 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 6 వేలు డిపాజిట్ చేస్తున్నామని తెలిపారు. అటు కేంద్రం కానీ.. ఇటు రాష్ట్రం కానీ కలిపి మొత్తం రూ. 20 వేల అందిస్తున్నామన్నారు. ఈ విషయం రైతులందరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. తాను రైతు బిడ్డనని.. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. రైతు కుటుంబాలు ఇబ్బందుల్లో ఉండ కూడదనే తన ఆలోచన, తపన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యవసాయానికి ప్రత్యేక బ్జడెట్ పెట్టించామని చెప్పారు. కృష్ణాజిల్లాలో నీళ్లు ఆలస్యంగా రావడం వల్ల తుఫాన్‌తో రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఇవ్వడం ద్వారా పంటలను కాపాడామన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల సుడిగుండంలో ఉందన్నారు. ఏపీ ఇమేజ్ దెబ్బ తిందని.. పెట్టుబడులు పెట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా నిలిచిపోయేలా చేశారన్నారు. ఇరవై నెలల్లో ఒక్కో సమస్యను పరిష్కారం చేసుకుంటూ వస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇన్ని సమస్యలు ఉన్నా.. మీకు న్యాయం చేసిన ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని ధైర్యంగా చెబుతున్నానన్నారు. 47లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు వేశామని పేర్కొన్నారు. ÷-రకృతి విపత్తుల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని.. రూ. 300 కోట్లు నష్ట పరిహారం, రూ.500 కోట్ల ధరల స్థిరీకరణకు కేటాయించామని గణాంకాలతో సహా సీఎం చంద్రబాబు వివరించారు. పక్కనే ఉన్న తమిళనాడు కానీ.. కర్ణాటక కానీ రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. కానీ ఏపీలో రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చిన ఏకైక ప్రభుత్వం.. ఎన్డీఏ ప్రభుత్వమని స్పష్టం చేశారు. పొగాకు, ఉల్లి రైతులను ఆదుకునేలా ఆర్థిక సాయం అందించామని చెప్పారు. మోటా, కోకో పంటలు దెబ్బ తింటే.. మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. నష్టపోయిన రైతాంగానికి రూ.1,338 కోట్లు అందచేశామని గుర్తు చేశారు. మేము విజన్ 2047 తయారు చేశాం.. ప్రధాని నేతృత్వంలో వికసిత్ భారత్, ఏపీ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కల సాకారం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు అవుతుందన్నారు. ఆ సమయానికి మన దేశం, మన రాష్ట్రం అన్ని విధాలా అగ్రస్థానంలో ఉండాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

# వంటగ్యాస్ కొరతపై హోటల్స్ యజమానుల ఆందోళన




- **ఆర్థిక మంత్రి పయ్యావులతో కలసి చర్చలు**
- **ఆంక్షలతో హోటల్స్ నడిపేందుకు సిద్ధమని వెల్లడి**
- **సోమవారం నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి**

**అమరావతి, మార్చి 13:** రాష్ట్రంలో వంటగ్యాస్ కొరత తీవ్రమవుతున్న నేపథ్యంలో విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. గ్యాస్ కొరత కారణంగా హోటల్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు కీలక చర్యలపై చర్చించారు. విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్యాస్ పొదుపు కోసం తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ పలు ప్రతిపాదనలు మంత్రి ముందు ఉంచారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హోటళ్ల పనివేళలను కుదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సోమవారం హోటళ్లకు సెలవు దినంగా ప్రకటిస్తే గ్యాస్ పొదుపునకు అవకాశం ఉంటుందని సూచించారు. రెస్టారెంట్లలో లభించే మెనూను కుదించాలని, అలాగే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు కేవలం 75శాతం మాత్రమే గ్యాస్ సరఫరా జరుగుతోందని, హోటళ్లకు ఇచ్చే కోటా గ్యాస్ మరో రెండు రోజుల్లో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ ్గ÷వ్ స్టార్ హోటల్స్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, ్గ÷వ్ స్టార్ హోటళ్లకు మరో 5 నెలల వరకు సరిపడా అఔఉ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. అయితే, సాధారణ హోటళ్లు మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హోటల్ యజమానుల సమస్యలను విన్న మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని హోటళ్లు ఒకేసారి కాకుండా, ప్రాంతాల వారీగా షెడ్యూల్ ప్రకారం తెరిచి ఉంచేలా ఆలోచన చేయాలని మంత్రి సూచించారు. గ్యాస్ కొరతపై చర్చించేందుకు సోమవారం తర్వాత మంత్రుల కమిటీ సమావేశం కానుందని, ఆ రోజు హోటల్ అసోసియేషన్ ప్రతినిధులను కూడా పిలిచి చర్చించి కీలక నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. బర్నర్ల వినియోగం తగ్గించడం, ఇతర పొదుపు చర్యలపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయనుందని మంత్రి పేర్కొన్నారు. కాగా, వంటగ్యాస్ కొరత ప్రభావం సామాన్యులతో పాటు హోటల్ పరిశ్రమపై తీవ్రంగా పడుతోంది. ప్రభుత్వం తీసుకునే 'సోమవారం నిర్ణయం' రాష్ట్రంలోని వేలమంది హోటల్ కార్మికులు, వినియోగదారులపై ప్రభావం చూపనుంది.

## పెద్దపులి కలకలం

**కాకినాడ జిల్లాలో శంఖవరం మండలంలో హై అలర్ట్!**

**కాకినాడ, మార్చి 13:** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి పెద్దపులి సంచారం ప్రజల్లో భయాందోళన రేపుతోంది. ముఖ్యంగా గోదావరి జిల్లాల పరిసర ప్రాంతాల్లో పెద్దపులి కదలిక ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కాకినాడ జిల్లా శంఖవరం మండలంలో పెద్దపులి సంచరిస్తున్న విషయం తెలుసుకొని ప్రజలు భయంతో వణికిపోతున్నారు. మండల పరిధిలోని గౌరవంపేట పంచాయతీ, రాజవరం - మాసంపల్లి గ్రామాల మధ్య ఉన్న సరుగుడు తోటల్లో పెద్దపులి కదలికలను గుర్తించడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం ఈ పెద్దపులి మెడలో జీపీఎస్ రెడియో కాలర్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీని సాయంతో పులి కదలికలను అటవీశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్న అధికారులు, పులిని సురక్షితంగా బంధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పెద్దపులి ఎటువైపు వెళ్తోంది? ఎక్కడ ఆగుతోంది? అనే అంశాలను గమనించడానికి డ్రోన్లను, అత్యాధునిక కెమెరా ట్రాప్‌లను రంగంలోకి దించారు. పెద్దపులి సంచరిస్తున్న మార్గాల్లో ఇప్పటికే ఇనుప ట్రాక్ కేజ్‌లను(బోన్లను) అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. పలిని పట్టుకునేందుకు భారీ ఆపరేషన్ నిర్వహించే అవకాం ఉంది. రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ నుంచి నిపుణులైన బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన అవకాశం ఉంది. అవసరమైతే పశు వైద్యుల పర్యవేక్షణలో ట్రాంక్విలైజర్ గన్‌తో మత్తుమందు ఇచ్చి పులిని అదుపులోకి తీసుకోవాలని అధికారులు



భావిస్తున్నారు. శంఖవరం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ముఖ్యంగా తోటల్లో పనులు చేసేవారు, పశువుల కాపరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు, ఒంటరిగా అటవీ ప్రాంతాలకు, తోటల్లోకి వెళ్లవద్దని హెచ్చరించారు.